11th YEAR ANNIVERSARY CELEBRATING

ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక    PEN POWER TELUGU DAILY    ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 60 పేజీలు :12    సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ)    ప్రచురణ : విశాఖపట్నం    గురువారం 6 నవంబర్ 2025    వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :60 PAGES :12    EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )    PUBLISHED : VISAKHAPATNAM    THU 6 NOVEMBER 2025    PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# కూటమి ప్రభుత్వంలోనే రైతుకు న్యాయం

- ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు
- రైతులకు 24 గంటల్లోనే నగదు జమ చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్న మంత్రి
- గత ప్రభుత్వం రూ.1,670 కోట్ల బకాయిలు పెట్టిందని ఆరోపణ
- జనవరి నుంచి కార్డుదారులకు రూ.18కే కిలో గోధుమపిండి పంపిణీ
- రైతులకు ఉచితంగా 50 వేల టార్పాలిన్‌లు అందజేత
- ఈ-క్రాప్ నమోదు చేసినా ధాన్యం కొంటామని రైతులకు భరోసా



పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతోనే రైతులకు నిజమైన న్యాయం జరుగుతోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని ఆయన వెల్లడించారు. విజయవాడలోని సివిల్ సప్లై భవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు.సుమారు రూ.12,200 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 4,041 రైతు సేవా కేంద్రాలు, 3,803 ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేశామని, 16,700 మంది సిబ్బంది ఈ ప్రక్రియలో పాల్గొంటారని వివరించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని 6 కోట్ల గోతాలను అందుబాటులో ఉంచామన్నారు.

**గత ప్రభుత్వ నిర్వాకం.. మా ప్రభుత్వ పారదర్శకత**

గత ప్రభుత్వం రైతులకు రూ.1,670 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లిందని, ధాన్యం డబ్బులను 6 నుంచి 9 నెలల వరకు చెల్లించకుండా ఇబ్బంది పెట్టిందని నాదెండ్ల మనోహర్ విమర్శించారు. అయితే, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 87 శాతం ధాన్యం డబ్బులను కేవలం 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసిందని గుర్తుచేశారు. ఈసారి ఆ సమయాన్ని 24 గంటలకు తగ్గించేందుకు కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. తేమ శాతం కొలతలో పారదర్శకత కోసం ఒకే కంపెనీకి చెందిన యంత్రాలను వాడతామని, అవసరమైతే బ్లూటూత్ ద్వారా రీడింగ్ తీసుకునే వ్యవస్థ ఏర్పాటు చేస్తామని చెప్పారు. వాట్సాప్‌లో "%ు×%" అని మెసేజ్ చేయడం ద్వారా రైతులు తమ ధాన్యం అమ్మకం షెడ్యూల్ చేసుకునే సౌకర్యాన్ని కూడా కల్పించామన్నారు.

**కొత్త పథకాలు, రైతులకు భరోసా**

జనవరి నుంచి రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి కిలో గోధుమపిండిని రూ.18కే అందిస్తామని మంత్రి ప్రకటించారు. ఇందుకోసం 2,400 మెట్రిక్

వివరాలు 2లో..



## తెలంగాణ సరిహద్దు సమీపంలో కాల్పుల మోత... ముగ్గురు మావోయిస్టుల మృతి

- ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్
- కూంబింగ్ ఆపరేషన్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి
- మృతదేహాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్న బలగాలు
- జనవరి నుంచి ఇప్పటివరకు 477 మంది మావోయిస్టుల హతం
- ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని వెల్లడి

వివరాలు 2లో..



## ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కు డాక్టరేట్...

### మంత్రి నారా లోకేశ్ స్పందన

- ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు అరుదైన గౌరవం
- కర్ణాటక స్టేట్ లా యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్
- న్యాయ, చట్ట పరిరక్షణకు చేసిన సేవలకు ప్రత్యేక గుర్తింపు
- గవర్నర్‌కు మంత్రి నారా లోకేశ్ హృదయపూర్వక అభినందనలు
- ఇది ఏపీ ప్రజలందరికీ గర్వకారణమని లోకేశ్ వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్‌కు అరుదైన గౌరవం లభించింది. న్యాయ, చట్ట పరిరక్షణ రంగాల్లో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా కర్ణాటక స్టేట్ లా యూనివర్సిటీ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ గవర్నర్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.గవర్నర్ అబ్దుల్ నజీర్ గౌరవ డాక్టరేట్ అందుకోవడం పట్ల మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. "చట్టం, న్యాయ పరిరక్షణకు గవర్నర్ గారు చేస్తున్న అపారమైన కృషికి దక్కిన అరుదైన గౌరవం ఇది. ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ ఇది గర్వకారణం"

వివరాలు 2లో..

## రైలు ఢీకొని ఆరుగురు భక్తుల మృతి



- మీర్జాపూర్‌లో ఘోర రైలు ప్రమాదం
- పట్టాలు దాటుతున్న ఆరుగురు భక్తుల దుర్మరణం
- కార్తిక పౌర్ణమి స్నానం కోసం వారణాసికి ప్రయాణం
- చునార్ స్టేషన్‌లో ఆగకుండా వెళ్లిన ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని ఘటన
- మృతుల కుటుంబాలకు సీఎం యోగి ఆదిత్యనాథ్ సంతాపం
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

వివరాలు 2లో..

## 'వసంతం-2025' వస్త్ర ప్రదర్శన ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్...

- విజయవాడలో 'వసంతం-2025' చేనేత ఎగ్జిబిషన్ ప్రారంభం
- ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేశ్
- 'కొత్తూరు వసంత వర్ణ' నూతన బ్రాండ్ ఆవిష్కరణ
- సహజసిద్ధ రంగులతో తయారైన కొత్త బ్రాండ్




వివరాలు 2లో..

## ఫొటోల కోసం బురద లేని పొలంలో మట్టి అంటకుండా జగన్ పర్యటించారు



- జగన్‌ది రైతు పరామర్శ కాదని, దండయాత్ర అని విమర్శ
- రైతులు ఓట్లు వేయలేదనే అక్కసుతోనే జగన్ పర్యటించారన్న వెంకన్న
- వందల కార్లు, పెయిడ్ ఆర్టిస్టులతో పరామర్శకు వెళ్లారని ఎద్దేవా

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో జరిపిన పర్యటనపై టీడీపీ నేత బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో

వివరాలు 2లో..

## హర్యానాలో ప్రతీ 8 ఓటర్లలో ఒకరు ఫేక్..

### రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు




- మొత్తం ఓటర్లలో 12.5 శాతం ఫేక్ ఓటర్లే
- బ్రెజిల్ కు చెందిన మోడల్ హర్యానాలో మూడు ఓట్లు
- ఒకే మహిళ వందసార్లు ఓటేసిందని రాహుల్ ఆరోపణ

పెన్ పవర్ డెస్క్:హర్యానా ఎన్నికల్లో భారీగా అక్రమాలు జరిగా యని కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బుధవారం ఉదయం 'హైడ్రోజన్ బాంబ్' పేరుతో మీడియాతో

వివరాలు 2లో..



## తిరుమల లడ్డూ ప్రసాదంలో నాణ్యత పెంచాం

ఏఐ ప్రాజెక్టును పట్టాలెక్కిస్తాం..

తితిదే పరిధిలోని ఆలయాల్లో నిత్యాన్నదానం

కరీంనగర్, దుబ్బాకలో శ్రీవారి ఆలయాలు

పెన్ పవర్ డెస్క్:: తిరుమల దేవదేవుడి పవిత్రతను పెంచాలనేది బోర్డు నిర్ణయమని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు(%దీ= చీఖఱఅఎబ%) పేర్కొన్నారు. ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా హైదరాబాద్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

**ఏఐ ప్రాజెక్టును పట్టాలెక్కిస్తాం..**

"గతంతో పోలిస్తే తిరుమల అన్నప్రసాదాల్లో మార్పులు వచ్చాయి. భక్తులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన పదార్థాలతో రుచికరమైన భోజనం అందిస్తున్నాం. తిరుమలలో రోజూ 1.5లక్షల నుంచి 2లక్షల మంది భక్తులు

వివరాలు 2లో..

## సీఎం కుర్చీ కోసం కర్ణాటకలో కాంగ్రెస్ ఆట.. బీజేపీ వ్యంగ్య పోస్టు

- ఏఐ జెనరేటెడ్ వీడియో షేర్ చేసిన బీజేపీ
- నవంబర్ విప్లవం కోసం కౌంట్ డౌన్ మొదలైందంటూ క్యాప్షన్
- కర్ణాటకలో సీఎం మార్పు ఉంటుందన్న వార్తలపై బీజేపీ ఎద్దేవా

పెన్ పవర్ డెస్క్:కర్ణాటక ప్రభుత్వంలో 'నవంబర్ విప్లవం' చోటుచేసుకోనుందని, దీనికోసం ఇప్పటికే కౌంట్ డౌన్ ప్రారంభమైందని బీజేపీ వ్యంగ్యంగా ట్వీట్ చేసింది. ముఖ్యమంత్రి కుర్చీ కోసం కాంగ్రెస్ పార్టీలో పలువురు నేతలు 'మ్యూజికల్ చెయిర్' ఆట ఆడుతున్నారని ఎద్దేవా చేసింది. ఈ నెలతో కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తికావొస్తోంది.




వివరాలు 2లో..

## అంతరిక్షంలో ఏఐ డేటా సెంటర్లు.. గూగుల్ సంచలన ప్రకటన!



- అంతరిక్షంలో ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు గూగుల్ శ్రీకారం
- 'ప్రాజెక్ట్ సన్‌క్యాచర్' పేరుతో కొత్త పరిశోధన కార్యక్రమం
- సౌరశక్తితో పనిచేయనున్న టీపీయూ ఆధారిత శాటిలైట్లు
- 2027 నాటికి రెండు ప్రయోగాత్మక ఉపగ్రహాల ప్రయోగం
- ఏఐ భారీ విద్యుత్ అవసరాలకు ప్రత్యామ్నాయ మార్గం
- భూమిపై వనరుల భారాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యం

పెన్ పవర్ డెస్క్:టెక్నాలజీ దిగ్గజం గూగుల్ మరో భారీ ప్రయోగానికి తెరతీ సింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కోసం ఏకంగా అం తరిక్షంలోనే డేటా సెంటర్లను నిర్మించేందుకు పరిశోధనలు ప్రారంభించినట్లు సంచలన ప్రకటన చేసింది.

వివరాలు 2లో..

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే టీవీకే పోరు...

### సీఎం అభ్యర్థిగా హీరో విజయ్



- 2026 ఎన్నికలపై విజయ్ పార్టీ కీలక నిర్ణయం
- సీఎం అభ్యర్థిగా దళపతి!
- మహాబలిపురంలో జరిగిన జనరల్ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయం
- డీఎంకే, బీజేపీ ప్రభుత్వాలు విఫలమయ్యాయంటూ విమర్శలు
- మొత్తం 12 కీలక రాజకీయ తీర్మానాలకు ఆమోదం
- ఎన్నికల పొత్తులపై తుది నిర్ణయం విజయ్‌దేనని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:తమిళనాడు రాజకీయాల్లో గత కొన్ని వారాలుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. నటుడు విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ 2026 అసెంబ్లీ ఎన్నికల బరిలో ఒంటరిగానే

వివరాలు 2లో..

## ప్రజల ప్రాణాలంటే చంద్రబాబుకు లెక్కలేదా?



- కాశీబుగ్గ ఘటన ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్న బొత్స
- ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మరల్చేందుకే డైవర్షన్ పాలిటిక్స్ అని విమర్శ
- నకిలీ మద్యం కేసులో టీడీపీ నేతలపై ఎందుకు చర్యలు లేవని ప్రశ్న

వివరాలు 2లో..




## హర్యానాలో ప్రతీ 8 ఓటర్లలో ఒకరు ఫేక్..

- మొదటి పేజి తరువాయి

లైవ్ ఏర్పాటు చేసి హర్యానా ఎన్నికల్లో అక్రమాలకు సంబంధించిన వివరాలను ప్రదర్శిస్తూ వివరించారు. హర్యానాలోని ప్రతీ ఎనిమిది మంది ఓటర్లలో ఒకరు ఫేక్ ఓటరేనని రాహుల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మొత్తంగా 12.5 శాతం మంది ఫేక్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. బ్రెజిల్ కు చెందిన మోడల్ ఒకరు హర్యానా ఎన్నికల్లో సీమ, స్వీటీ, సరస్వతి పేరుతో మూడుసార్లు ఓటేసిందని ఆయన చెప్పారు. ఒకే మహిళ, ఒకే ఫొటోతో వేర్వేరు పోలింగ్ బూత్ లలో వంద ఓట్లు వేసిందన్నారు. రాహుల్ గాంధీ సాక్ష్యాలతో పాటుగా ఈ ఆరోపణలు చేశారు. ఓటర్ జాబితాలోని తప్పులను స్క్రీన్ పై ప్రదర్శిస్తూ.. పోలింగ్ సందర్భంగా బూత్ లెవల్ నుంచే అక్రమాలు జరిగాయని చెప్పారు. ఎలక్షన్ కమిషన్ తలుచుకుంటే ఓటర్ జాబితాలోని ఈ అక్రమాలను కేవలం క్షణాల వ్యవధిలో తొలగించగలదని అన్నారు. అయితే, కేంద్రంలోని బీజేపీకి ఈసీ వంతపాడుతూ అక్రమాలకు కొమ్ముకాస్తోందని రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు. ఇటీవల హర్యానాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 25 లక్షల ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించారు. ఓటు హక్కు నమోదుకు హౌస్ నెంబర్ తప్పనిసరి కావడంతో ఇళ్లు లేని నిరుపేదలకు ఇబ్బంది కలుగుతోందని ఈసీ ఓ కొత్త రూల్ తీసుకొచ్చిందని రాహుల్ గుర్తు చేశారు. ఇల్లు లేని నిరుపేదలు ఓటు హక్కు నమోదు సమయంలో ఇంటి నెంబర్ ను 'జీరో' గా పేర్కొనే వెసులుబాటు కల్పించిందని చెప్పారు. అయితే, ఈ విధానం వెనక నిరుపేదలకు ఓటు హక్కు కల్పించాలనే సదుద్దేశం కన్నా అక్రమ ఓటర్లు, ఫేక్ ఓటర్లకు జాబితాలో చోటు కల్పించాలనే దురుద్దేశమే ఉందని రాహుల్ విమర్శించారు. ఎన్నికల జాబితాలో ఇంటి నెంబర్ జీరోగా పేర్కొన్న పలు ఓటర్ల ఇళ్లను తన టీమ్ ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించిందని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో జరిపిన ఈ పరిశీలనలో సంచలన విషయాలు బయటపడ్డాయని రాహుల్ చెప్పారు. ఇంటి నెంబర్ జీరోగా పేర్కొన్న ఓ నిరుపేద ఇల్లు ఇదేనంటూ స్క్రీన్ పై ఓ భారీ భవంతిని చూపించారు. ఇంత పెద్ద భవనానికి ఇంటి నెంబర్ లేదని, ఈ ఇంటి యజమాని పేరు సహా పలువురు అక్రమార్కులకు ఇదే విధంగా ఓటు హక్కు కల్పించారని రాహుల్ గాంధీ ఆరోపించారు.

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే టీవీకే పోరు...

- మొదటి పేజి తరువాయి

దిగనున్నట్లు బుధవారం అధికారికంగా ప్రకటించింది. పార్టీ వ్యవస్థాపకుడైన విజయ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మహాబలిపురంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో విజయ్ అధ్యక్షతన జరిగిన పార్టీ ప్రత్యేక జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,000 మందికి పైగా జనరల్ కౌన్సిల్ సభ్యులు, జిల్లా కార్యదర్శులు, ఇతర ముఖ్య నాయకులు హాజరయ్యారు. సెప్టెంబర్ 27న కరూర్ ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన 41 మందికి నివాళిగా రెండు నిమిషాల మౌనం పాటించి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ విషాద ఘటన తమకు ఒక బాధాకరమైన గుణపాఠం అని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు తీసుకుంటామని పార్టీ పేర్కొంది.

ఈ సమావేశంలో రాబోయే ఎన్నికలే లక్ష్యంగా పార్టీ రాజకీయ, విధానపరమైన వైఖరిని స్పష్టం చేస్తూ మొత్తం 12 తీర్మానాలను ఆమోదించారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రక్రియ వల్ల అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆరోపించారు. శ్రీలంక నౌకాదళం పదేపదే తమిళ మత్స్యకారులను అరెస్ట్ చేస్తున్నా, రాష్ట్రంలోని డీఎంకే ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తమిళుల ప్రయోజనాలను కాపాడడంలో పూర్తిగా విఫలమయ్యాయని టీవీకే విమర్శించింది. తమిళనాడులో శాంతిభద్రతలు దారుణంగా క్షీణించాయని ఆరోపిస్తూ, కోయంబత్తూరు కళాశాల విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి ఘటనను ఉదాహరణగా చూపింది. మహిళల భద్రత కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడింది. అదేవిధంగా, ధాన్యం సేకరణలో జాప్యం కారణంగా డెల్టా రైతులు పడుతున్న ఇబ్బందులపై, పంట పొలాల్లోనే మొలకెత్తుతున్న వరిపై ఆందోళన వ్యక్తం చేసింది. చిత్తడి నేలల ఆక్రమణలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించింది. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులు, ఉద్యోగ కల్పనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఇక, ఎన్నికల పొత్తులకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్నా ఆ అధికారం కేవలం విజయ్‌కు మాత్రమే ఉంటుందని, 2026 ఎన్నికల్లో తమ పార్టీ సొంత కూటమికి నాయకత్వం వహిస్తుందని తీర్మానాల్లో స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, భద్రతా కారణాల దృష్ట్యా సమావేశ వేదిక వద్ద ఏర్పాటు చేసిన పార్టీ బ్యానర్లు, జెండాలను పోలీసులు తొలగించారు.

## ఫొటోల కోసం బురద లేని పొలంలో మట్టి అంటకుండా జగన్ పర్యటించారు

- మొదటి పేజి తరువాయి

విరుచుకుపడ్డారు. అది రైతులను పరామర్శించేందుకు చేసిన యాత్ర కాదని, ఎన్నికల్లో ఓడించారన్న అక్కసుతో వారిపైకి చేసిన దండయాత్ర అని ఆయన ఘాటుగా విమర్శించారు. రైతులపై ప్రేమ ఉంటే కట్ట మీద పొలాలున్న ప్రాంతంలో పర్యటించాలని సవాల్ విసిరారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... వందల కార్లు, బైక్‌లు, పెయిడ్ ఆర్టిస్టులతో మందీ మార్బలంతో పరామర్శకు వెళ్లిన ఏకైక నాయకుడు జగన్ అని ఎద్దేవా చేశారు. రైతుల వద్దకు పరామర్శకు వెళ్లి పూలు చల్లించుకోవడం ఏమిటని ప్రశ్నించారు. జగన్ పర్యటన చూస్తే ఆనందంతో వెళ్లినట్లు ఉంది తప్ప, రైతుల బాధలు పంచుకోవడానికి వెళ్లినట్లు లేదని వ్యాఖ్యానించారు. అసలు తుపాను సమయంలో జగన్ ఎక్కడున్నారని వెంకన్న నిలదీశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, లోకేశ్ రాత్రింబవళ్లు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. చంద్రబాబు తుపాను హెచ్చరికల సమయం నుంచే యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారని, నష్టాన్ని తగ్గించేందుకు కృషి చేశారని తెలిపారు. వ్యవసాయం గురించి జగన్‌కు ఏం తెలుసని బుద్దా వెంకన్న ప్రశ్నించారు. "నీ తాతది గ్రానైట్, నీ తండ్రిది ఫ్యాక్షన్, నీది దగా వ్యాపారం" అంటూ వ్యక్తిగత విమర్శలు చేశారు. కేవలం ఫొటోల కోసం బురద లేని పొలంలో మట్టి అంటకుండా జగన్ పర్యటించారని సెటైర్లు వేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పొలంలో అడుగుపెట్టని వ్యక్తి, ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు పడి లేచిన కెరటం వంటి వారని, అలాంటి నేతకు వార్నింగ్ ఇచ్చే అర్హత, స్థాయి జగన్‌కు ఉన్నాయా? అని మండిపడ్డారు. జగన్ విధ్వంసకర పాలన అందించారు కాబట్టే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసి ఇంట్లో కూర్చోబెట్టారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా జగన్ ఇలాంటి దండయాత్రలు మానుకుని ప్రజల కోసం పనిచేయాలని హితవు పలికారు.

## కూటమి ప్రభుత్వంలోనే రైతుకు న్యాయం

- మొదటి పేజి తరువాయి

టన్నుల గోధుమపిండిని సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. నవంబర్ మాసంలో వర్ష సూచన ఉన్న నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు 50 వేల టార్పాలిన్‌లను ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ-క్రాప్‌లో పంట నష్టాన్ని నమోదు చేస్తే ప్రభుత్వం ధాన్యం కొనదంటూ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దాన్ని ఎవరూ నమ్మవద్దని మంత్రి కోరారు. ఈ-క్రాప్‌లో నమోదైన ప్రతి గింజనూ నూటికి నూరు శాతం కొనుగోలు చేసి తీరుతామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఇప్పటికే 39.51 లక్షల ఎకరాల్లో ఈ-క్రాప్ నమోదు పూర్తయిందని, 85 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ వైస్ చైర్మన్-ఎండీ ఢిల్లీ రావు, డైరెక్టర్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్షంలో ఏఐ డేటా సెంటర్లు.. గూగుల్ సంచలన ప్రకటన!

- మొదటి పేజి తరువాయి

'ప్రాజెక్ట్ సన్‌క్యాచర్' పేరుతో ఈ 'మూన్‌షాట్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించింది. భవిష్యత్తులో ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాన్ని విస్తరించడంలో ఈ ప్రాజెక్ట్ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనుందని కంపెనీ భావిస్తోంది.

ఈ ప్రాజెక్టులో భాగంగా, గూగుల్ తన టెన్సర్ ప్రాసెసింగ్ యూనిట్స్ (టీపీయూ)లను అంతరిక్షంలోకి పంపనుంది. సౌరశక్తితో పనిచేసే చిన్నపాటి ఉపగ్రహాల సమూహాన్ని ఏర్పాటు చేసి, వాటి ద్వారా ఏఐ డేటా సెంటర్లను నడపాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఉపగ్రహాలను ఒకదానికొకటి ఫ్రీ-స్పేస్ ఆప్టికల్ లింక్స్ ద్వారా అనుసంధానిస్తారు. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ అంతరిక్షంలో భారీ డేటా సెంటర్లు రానున్నాయని అంచనా వేసిన కొన్ని వారాలకే గూగుల్ నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. ఈ సందర్భంగా గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ మాట్లాడుతూ.. "మా టీపీయూలు అంతరిక్షంలోకి వెళ్తున్నాయి. క్వాంటం కంప్యూటింగ్, అటానమస్ డ్రైవింగ్ లాంటి మా మూన్‌షాట్ ప్రాజెక్టుల స్ఫూర్తితో 'ప్రాజెక్ట్ సన్‌క్యాచర్'ను ప్రారంభించాం. సౌరశక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకుని అంతరిక్షంలో ఏఐ వ్యవస్థలను ఎలా నిర్మించవచ్చో అన్వేషిస్తున్నాం" అని తెలిపారు. 2027 ప్రారంభం నాటికి ప్లానెట్ సంస్థ భాగస్వామ్యంతో రెండు ప్రయోగాత్మక ఉపగ్రహాలను ప్రయోగించడమే తమ తదుపరి లక్ష్యమని ఆయన వివరించారు.

### అంతరిక్షంలోనే ఎందుకు?

ఏఐ అల్గారిథమ్‌లకు అపారమైన విద్యుత్ శక్తి అవసరం. భూమిపై ఈ విద్యుత్ అవసరాలు పర్యావరణంపై భారం మోపుతున్నాయి. దీనికి పరిష్కారంగా గూగుల్ అంతరిక్షాన్ని ఎంచుకుంది. భూమి మీద కంటే అంతరిక్షంలోని సరైన కక్ష్యలో ఉండే సోలార్ ప్యానెల్ 8 రెట్లు ఎక్కువ సామర్థ్యంతో పనిచేస్తుంది. దాదాపు నిరంతరాయంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలదు. బ్యాటరీల అవసరం కూడా తగ్గుతుంది. భూమిపై

వనరుల వినియోగాన్ని తగ్గించి, ఏఐ పూర్తి సామర్థ్యాన్ని వాడుకోవాలంటే అంతరిక్షమే సరైన ప్రదేశమని గూగుల్ తన ప్రకటనలో పేర్కొంది. అయితే, ఈ ప్రాజెక్టులో రేడియేషన్, థర్మల్ మేనేజ్‌మెంట్, సిస్టమ్ విశ్వసనీయత వంటి అనేక సాంకేతిక సవాళ్లు ఉన్నాయి. ఇప్పటికే తమ ట్రిలియం-జనరేషన్ టీపీయూలు భూమికి సమీప కక్ష్యలోని రేడియేషన్‌ను తట్టుకోగలవని ప్రయోగాల్లో తేలినట్లు గూగుల్ తెలిపింది. ఈ సవాళ్లను అధిగమించి, భవిష్యత్తులో అంతరిక్ష ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను నిర్మించే దిశగా గూగుల్ తన పరిశోధనలను ముమ్మరం చేస్తోంది.

## ప్రజల ప్రాణాలంటే చంద్రబాబుకు లెక్కలేదా?

వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఏపీలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రైతుల సమస్యలు, కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన వంటి పలు అంశాల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఆయన ఎండగట్టారు. ప్రకృతి విపత్తులతో రైతులు తీవ్రంగా నష్టపోతే ప్రభుత్వం నుంచి కనీస భరోసా కరవైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడిన బొత్స, తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. "వైసీపీ హయాంలో రైతులకు గిట్టుబాటు ధర, సబ్సిడీ అందించడంతో పాటు పంటల బీమా ప్రీమియంను కూడా ప్రభుత్వమే చెల్లించింది. కానీ ఈ ప్రభుత్వం ఆ భారాన్ని రైతులపైనే మోపుతోంది. ఇప్పటివరకు పంట నష్టంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. సీఎం, మంత్రుల మాటలు తప్ప చేతల్లో ఏమీ కనిపించడం లేదు" అని విమర్శించారు. రైతుల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

కాశీబుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై బొత్స తీవ్రంగా స్పందించారు. అది ప్రైవేట్ ఆలయమని చెప్పడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. "ఎక్కువ మంది భక్తులు వస్తారని అంచనా వేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? ప్రజల ప్రాణాలంటే చంద్రబాబుకు లెక్కలేదా?" అని నిలదీశారు. తిరుపతి, సింహాచలం ఘటనల నుంచి ప్రభుత్వం ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలు బయటపడిన ప్రతిసారీ ఏదో ఒక అంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజల దృష్టిని మరల్చడం కూటమి ప్రభుత్వానికి అలవాటుగా మారిందని బొత్స ఆరోపించారు. నకిలీ మద్యం కేసులో

టీడీపీ నేత జయచంద్రారెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. గతంలో డ్రగ్స్ కేసులోనూ టీడీపీ నేతలను వదిలేశారని గుర్తుచేశారు. ఇదే సమయంలో ఎల్లో మీడియాను చూస్తుంటే నవ్వాలో, ఏడవాలో అర్థం కావడం లేదంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. భోగాపురం విమానాశ్రయం విషయంలో నిర్మాణానికి అవసరమైన అప్రోచ్ రోడ్లు, ఇతర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. రైతులు, వైద్యం, విద్య, భక్తుల భద్రత వంటి ఏ అంశంలోనూ ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని బొత్స విమర్శించారు.

## తెలంగాణ సరిహద్దు సమీపంలో కాల్పుల మోత... ముగ్గురు మావోయిస్టుల మృతి

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య బుధవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మరణించినట్లు సమాచారం. తెలంగాణ సరిహద్దుకు సమీపంలోని తార్లగూడ ప్రాంతంలో ఈ ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి.

వివరాల్లోకి వెళితే... అన్నారం, మరిమల్ల గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై నిఘా వర్గాల నుంచి పక్కా సమాచారం అందింది. దీంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్) బృందాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువర్గాల మధ్య కాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను, కొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. అయితే, దీనిపై అధికారికంగా పూర్తి ప్రకటన వెలువడాల్సి ఉంది. బుధవారం సాయంత్రం నాటికి కూడా ఆపరేషన్ కొనసాగుతూనే ఉందని అధికారులు వెల్లడించారు. "బీజాపూర్ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతోంది, పరిస్థితి సాధారణంగానే ఉంది. ఆపరేషన్‌కు సంబంధించిన కీలక వివరాలను తగిన సమయంలో అందిస్తాం" అని మధ్యాహ్నం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఈ ఘటనపై స్పందిస్తూ, హతమైన మావోయిస్టులు అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో పనిచేస్తున్న స్థానిక కమిటీలకు చెందినవారై ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు.

### ముమ్మరంగా కూంబింగ్

2026 మార్చి నాటికి దేశం నుంచి మావోయిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవలే ప్రకటించిన నేపథ్యంలో

భద్రతా బలగాలు ఆపరేషన్లను తీవ్రతరం చేశాయి. ఛత్తీస్‌గఢ్‌లో 2024 జనవరిలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా, 1,785 మందిని అరెస్ట్ చేశారు. వివిధ ఆపరేషన్లలో 477 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఒకవైపు సైనిక చర్యలు కొనసాగిస్తూనే, మరోవైపు 'ఆత్మసమర్పణ్ ఏవం పునర్వాస్ నీతి 2025', 'నియాద్ నెల్ల నార్ యోజన' వంటి పథకాల ద్వారా లొంగిపోయిన వారికి పునరావాసం కల్పిస్తూ ప్రభుత్వం ద్వంద్వ వ్యూహాన్ని అమలు చేస్తోంది.

## రైలు ఢీకొని ఆరుగురు భక్తుల మృతి

ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లో ఘోర విషాదం చోటుచేసుకుంది. చునార్ రైల్వే స్టేషన్‌లో బుధవారం ఉదయం వేగంగా వెళ్తున్న రైలు కిందపడి ఆరుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. కార్తిక పౌర్ణమి పుణ్యస్నానాల కోసం వారణాసికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. చోపాన్ నుంచి ప్రయాగ్‌రాజ్ వెళ్లే ప్యాసింజర్ రైలు (13309) చునార్ స్టేషన్‌లోని 4వ నంబర్ ప్లాట్‌ఫామ్‌పై ఆగింది. ఈ రైలులో వచ్చిన భక్తులు, ఫుట్ ఓవర్‌బ్రిడ్జిని ఉపయోగించకుండా, పట్టాలు దాటి 3వ నంబర్ ప్లాట్‌ఫామ్‌కు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఉదయం సుమారు 9:30 గంటల సమయంలో అదే ట్రాక్‌పై వేగంగా వస్తున్న నేతాజీ ఎక్స్‌ప్రెస్ (కల్కా మెయిల్,12311) వారిని బలంగా ఢీకొట్టింది. ఆ రైలుకు చునార్ స్టేషన్‌లో హాల్ట్ లేదు. దీంతో భక్తులు తప్పించుకునే అవకాశం లేకుండా పోయింది. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మరణించగా, పలువురి శరీర భాగాలు ఛిద్రమయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్టేషన్‌లో గందరగోళం నెలకొంది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది, స్థానిక పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారణాసి జోన్ ఏడీజీ పీయూష్ మోర్డియా ఆరుగురు మరణించినట్లు ధృవీకరించారు. ఈ ప్రమాదం కారణంగా చునార్ జంక్షన్‌లో రైళ్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగలేదని నార్త్ సెంట్రల్ రైల్వే జోన్ అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటనపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సహాయక చర్యలను వేగవంతం చేయాలని, వెంటనే ఘటనా స్థలానికి చేరుకోవాలని సీనియర్ అధికారులను ఆదేశించారు. సహాయక చర్యల్లో పాల్గొనాలని ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, బాధితుల కుటుంబాలకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అధికారులు మృతుల వివరాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.

## 'వసంతం-2025' వస్త్ర ప్రదర్శన ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్...

విజయవాడ నగరంలోని ఎంజీ రోడ్డులో ఉన్న శ్రీ శేషసాయి కల్యాణ వేదికలో ఏర్పాటు చేసిన 'వసంతం-2025' చేనేత, చేతివృత్తుల ప్రదర్శనను రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ బుధవారం ప్రారంభించారు. క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన సహజ రంగులతో తయారుచేసిన 'కొత్తూరు వసంత వర్ణ' అనే నూతన చేనేత బ్రాండ్‌ను ఆవిష్కరించారు. ఈ ప్రదర్శనలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత కళాకారులు, చేతివృత్తుల వారు రూపొందించిన ఉత్పత్తులను 70కి పైగా స్టాళ్లలో ప్రదర్శనకు ఉంచారు. ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం మంత్రి లోకేశ్ అక్కడి స్టాళ్లను సందర్శించి, ఉత్పత్తులను పరిశీలించారు. కళాకారులతో మాట్లాడి వారి నైపుణ్యాన్ని అభినందించారు.

దీనిపై మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ, "క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఇక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించాను. మన కళాకారుల ప్రతిభ అద్భుతంగా ఉంది. ప్రకృతి సహజసిద్ధ రంగులతో తయారుచేసిన 'కొత్తూరు వసంత వర్ణ' బ్రాండ్‌ను ఆవిష్కరించడం ఆనందదాయకం" అని తెలిపారు. చేనేత కళకు, చేతివృత్తుల వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

## సీఎం కుర్చీ కోసం కర్ణాటకలో కాంగ్రెస్ ఆట.. బీజేపీ వ్యంగ్య పోస్టు

- మొదటి పేజి తరువాయి

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మెజారిటీ సాధించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటులో తీవ్ర తాత్సారం చేసిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి పీఠం కోసం సీనియర్ నేతలు సిద్ధరామయ్య, డీకే శివకుమార్ లు పట్టుబట్టడం వల్లే ప్రభుత్వ ఏర్పాటు ఆలస్యమైందని అప్పట్లో ప్రచారం జరిగింది. దీంతో హైకమాండ్ మధ్యేమార్గంగా చెరో రెండున్నర సంవత్సరాలు సీఎం సీటును పంచుకోవాలంటూ ఇరువురు నేతలకు రాజీ కుదర్చినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరిగింది. తాజాగా రెండున్నర సంవత్సరాలు పూర్తికావొస్తుండడంతో ఈ ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రి మార్పు జరగనుందని తాజాగా వార్తలు వెలువడుతున్నాయి. ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రి పదవిని డీకే శివకుమార్ కు అప్పగిస్తారని కర్ణాటకకు చెందిన కొంతమంది నేతలు అభిప్రాయపడుతున్నారు. అయితే, సీఎం కుర్చీని వదులుకునేందుకు సిద్ధరామయ్య అంగీకరించడంలేదని, పూర్తికాలం తానే పదవిలో కొనసాగుతానని పేచీ పెడుతున్నారని సమాచారం. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో తప్పుకోవాల్సి వస్తే తాను సూచించిన వ్యక్తికే సీఎం కుర్చీ అప్పగించాలని హైకమాండ్ ఎదుట డిమాండ్ పెట్టినట్లు సమాచారం. ఈ వార్తలపై బీజేపీ వ్యంగ్యంగా స్పందించింది. కర్ణాటకలో ప్రభుత్వ పెద్దలు ప్రజల సమస్యలను పక్కన పెట్టి కుర్చీ కోసం కొట్లాడుతున్నారని తీవ్ర విమర్శలు చేసింది. ముఖ్యమంత్రి పీఠం కోసం కాంగ్రెస్ పార్టీలో పలువురు నేతలు మ్యూజికల్ చెయిర్ ఆట ఆడుతున్నారని ఆరోపించింది. ఏఐ సాయంతో ఓ వీడియో తయారు చేసి పార్టీ అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## తిరుమల లడ్డూ ప్రసాదంలో నాణ్యత పెంచాం

- మొదటి పేజి తరువాయి

అన్న ప్రసాదాలు స్వీకరిస్తున్నారు. లడ్డూ ప్రసాదంలో కూడా చాలా మార్పులు వచ్చాయి. ప్రసాదాలు పది రోజులైనా నిల్వ ఉంటున్నాయని భక్తులు చెబుతున్నారు. తిరుపతి స్థానికులకు నెలకోసారి తొలి మంగళవారం 3వేల మందికి దర్శనం కల్పిస్తున్నాం. తిరుమలలోని కాటేజ్‌లకు గతంలో సొంత పేర్లు పెట్టుకున్నారు. వాటిని తొలగించి దేవుడి పేర్లు పెట్టాలని నిర్ణయించాం. మొదటి బోర్డు మీటింగ్‌లోనే అన్యమతస్థులను తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నాం.. కొందరిని తొలగించాం. ఏఐ సాంకేతికత సాయంతో 2గంటల్లోనే భక్తులకు దర్శనం ఏర్పాటు చేయాలని అనుకున్నాం.. కానీ, ఒక వర్గం ఏఐపై వ్యతిరేకత వ్యక్తం చేసింది. నూతన ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆధ్వర్యంలో మళ్లీ ఏఐ ప్రాజెక్టును పట్టాలెక్కిస్తున్నాం. తిరుమల కొండపై రాజకీయాలు మాట్లాడితే చర్యలు తీసుకోవాలని తీర్మానించాం. టూరిజం ప్యాకేజీలను రద్దు చేసి ఆ టికెట్‌లను సామాన్య భక్తులకు ఇస్తున్నాం.

### తితిదే పరిధిలోని ఆలయాల్లో నిత్యాన్నదానం...

శ్రీనివాస సేతు పేరు బదులుగా తిరుపతి ఫ్లైఓవర్‌కు గరుడ వారధి అని పెట్టాం. కొండని ఆనుకొనివున్న స్థలంలో ముంతాజ్ హోటల్‌కి గత ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సీఎం చంద్రబాబు సహకారంతో ఆ హోటల్‌ను అక్కడి నుంచి తీసేయించి వేరే చోటికి మార్చాం. తిరుమలలో దాదాపు 1500 దుకాణాలకు ఇష్టా రాజ్యంగా అనుమతులు ఇచ్చారు. వాటన్నింటినీ క్రమబద్ధీకరిస్తున్నాం. బ్రేక్ దర్శనాలు మొన్నటి వరకు 10.30కి ఉండేవి.. ఇప్పుడు వాటిని తిరిగి తెల్లవారుజామునకి మార్చాం. అలిపిరి టోల్‌గేట్ వద్ద కొత్త సాంకేతికత ఏర్పాటు చేస్తున్నాం. శ్రీవాణి ట్రస్ట్ కింద 5వేల ఆలయాలు నిర్మించాలని తీర్మానించాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో ఆలయాలు, భజన మందిరాలు నిర్మిస్తాం. తితిదేకు 100 ఎలక్ట్రిక్ బస్సులు ఇస్తామని కేంద్రమంత్రి కుమారస్వామి హామీ ఇచ్చారు. వాటిని తిరుపతి, తిరుమల మధ్య నడపాలి అనుకుంటున్నాం. తితిదే పరిధిలో ఉండే ఆలయాల్లో నిత్యాన్నదానం ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ప్రతి రాష్ట్ర రాజధానిలో వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే రెండు రాష్ట్రాలు రాజధానిలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ఆమోదం తెలిపాయి. ఒంటిమిట్టలో 100 గదుల వసతి గృహం నిర్మాణం చేయలని నిర్ణయించాం.

### కరీంనగర్, దుబ్బాకలో శ్రీవారి ఆలయాల నిర్మాణం..

వెంకటేశ్వర గోశాల నిర్వహణ మెరుగుపరచడంపై నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశాం. నివేదిక వచ్చిన తరువాత కార్యాచరణ ఉంటుంది. సిమ్స్ ఆసుపత్రిలో మెడికల్ మాఫియా నడుస్తుంది.. ఆసుపత్రే మెడికల్ షాప్స్ నిర్వహించాలని నిర్ణయించాం. తిరుపతి ఎయిర్‌పోర్టుకు శ్రీవెంకటేశ్వర ఎయిర్ పోర్ట్ అని నామకరణం చేయాలని కోరుతున్నాం. పేరుతో పాటు ఎయిర్ పోర్ట్‌ని ఆలయం సెట్ లాగా ఏర్పాటు చేస్తున్నాం. తిరుపతి ఎయిర్ పోర్ట్ అంటే వెంకటేశ్వర స్వామి ఆలయం గుర్తు వచ్చేలా తీర్చిదిద్దుతాం. తిరుమలపై అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. టికెట్ల జారీలో సైబర్ నేరాలకు పాల్పడిన వారిని తొలగించి.. సైబర్ సెక్యూరిటీ ల్యాబ్‌ని ఏర్పాటు చేశాం. అన్నమయ్య జన్మించిన తాళ్లపాకను అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. తితిదే కొనుగోళ్ల విభాగంలో జరిగిన అవకతవకలపై ఏసీబీ విచారణకు ఆదేశించాం. రూ.30 కోట్లతో కరీంనగర్‌లో, రూ.4.5 కోట్లతో దుబ్బాకలో శ్రీవారి ఆలయాలు నిర్మించనున్నాం" అని బీఆర్ నాయుడు తెలిపారు.

## ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కు డాక్టరేట్...

- మొదటి పేజి తరువాయి

అని లోకేశ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజా సేవకు లభించిన గౌరవంగా దీనిని భావిస్తున్నట్లు ఆయన తన సందేశంలో తెలిపారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సుదీర్ఘకాలం సేవలు అందించిన జస్టిస్ అబ్దుల్ నజీర్, ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా కొనసాగుతున్నారు. ఇప్పుడు కర్ణాటక స్టేట్ లా యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకోవడం ఆయన న్యాయ సేవలకు లభించిన మరో ముఖ్యమైన గుర్తింపుగా భావిస్తున్నారు.

# కార్తీక పౌర్ణమి భక్తుల రద్దీ దృష్ట్యా పోలీస్ బందోబస్తు...!

* కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు వెల్లడి



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 5 :** మండలంలోని శ్రీ శ్రీశ్రీ మల్లికార్జున స్వామి, గాదిగుమ్మి గిరిజ తాండవేశ్వర స్వామి శివాలయం లో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయాల్లో భక్తుల రద్దీ దృష్ట్యా బందోబస్తు నిర్వహిస్తున్నట్లు కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు క్యూ పద్ధతిలో వచ్చి దర్శనం చేసుకోవాలని చెప్పారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది అన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# హోం టూరిజం విజయవంతం చేయాలి









* 35% రాయితీతో 40 వేల హోం స్టేల ఏర్పాటుకు ప్రణాళిక
* జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**పాడేరు, పెన్ పవర్,నవంబర్ 05:** జిల్లాలో హోం పర్యాటకాన్ని విజయవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు.

బుధవారం ఐటీడీఏ పాడేరు సమావేశ మందిరంలో హోం స్టే నిర్వాహకులతో జరిగిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ?మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ మరియు పీఎం జుగా పథకం కింద జిల్లాలో ఇప్పటికే 150 గృహాలకు హోం స్టే ఏర్పాటుకు అనుమతులు లభించాయని కలెక్టర్ తెలిపారు. ?నలభై లక్షల గడప ఉన్న జిల్లాలో 40 వేల హోం స్టేలు ఏర్పాటు చేసే విధంగా జిల్లా యంత్రాంగం ప్రణాళికలు రూపొందిస్తోందని వెల్లడించారు.

అరకు రీజియన్‌లో పర్యాటకాన్ని ప్రోత్సహించి, ఈ ప్రాంత ప్రజలకు జీవనోపాధి కల్పించేందుకు ముఖ్యమంత్రి ఒక పాలసీ రూపంలో తీసుకురావడం గొప్ప విషయమని, ఈ అవకాశాన్ని పాడేరు ఐటీడీఏ పరిధిలోని 11 మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

హోం స్టేల ఏర్పాటులో ఎదురయ్యే ఆర్థిక సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వం పలు రాయితీలు కల్పిస్తోందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రాయితీతో కూడిన రుణాలు ఇప్పించడం జరుగుతుంది. హోం స్టేను ఎంఎస్ఎంఈ పరిశ్రమగా పరిగణించి, ప్రధానమంత్రి ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ కింద పరిశ్రమల శాఖ ద్వారా 35 శాతం రాయితీ లభిస్తుంది. ప్రభుత్వ అనుమతి ఉన్న హోం స్టేలకు పెట్టుబడిలో 5 శాతం రాయితీ లభిస్తుందన్నారు. హోం స్టేలపై పెట్టిన పెట్టుబడి రెండు సీజన్లలోనే తిరిగి వస్తుందని, నిర్వాహకులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు.

నిర్వాహకులలో నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడానికి ఒక నైపుణ్యం గల బృందం ద్వారా శిక్షణా శిబిరాలు నిర్వహిస్తామన్నారు. విదేశీ పర్యాటకులను ఆకర్షించే విధంగా సౌకర్యాలను బట్టి హోం స్టేలను సిల్వర్ మరియు గోల్డ్ కేటగిరీలుగా విభజించారు. పర్యాటకుల భద్రత విషయంలో నిర్వాహకులు రాజీ పడాల్సిన అవసరం లేదని, ప్రతి గ్రామ, మండల, జిల్లా పరిధిలో భద్రతా కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పది, పదిహేను హోం స్టేలు ఒక దగ్గర ఉంటే డీఆర్‌డీఏల ద్వారా హోం స్టే సంఘాలను ఏర్పాటు చేసి బలోపేతం చేస్తామన్నారు.

ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ, హోం స్టేల ద్వారా ఈ ప్రాంత గిరిజన ప్రజల ఆచార వ్యవహారాలు, జీవన విధానాలు, ఆహార పద్ధతులు పర్యాటకులకు తెలుస్తాయని, తద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన ఆర్థిక పరిస్థితులు లభిస్తాయని చెప్పారు.

హోం స్టే స్టేట్ నోడల్ ఆఫీసర్ వై. ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ, హోం స్టే మంజూరు కొరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, సాంకేతిక సమస్యల పరిష్కారానికి పర్యాటక శాఖ ఆధ్వర్యంలో టెక్నికల్ టీమ్ పనిచేస్తుందని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి దాసు, డీఆర్‌డీఏ పీడీ మురళి, తదితరులు పాల్గొన్నారు.

# 66 వార్డులో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు నాయకుల కృషి



**గాజువాక : పెన్ పవర్, నవంబర్ 05:** జీవీఎంసీ 66 వార్డులో అజీమా బాద్ లో, సీతారాం నగర్, నవాబ్ నగర్ లో, వార్డు మొత్తం పలు ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి, ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పనులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక నియోజవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుగుతున్న పనులని 66 వార్డ్ తెలుగుదేశం పార్టీ వార్డ్ కమిటీ దగ్గరుండి పరిశీలించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకి అందుబాటులో పరిపాలన ఇవ్వడం, ఒకేసారి అభివృద్ధి, సంక్షేమం, సమపాలుగా పరిపాలన చేస్తూ భవిష్యత్తులో పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని స్వాగతిస్తూ ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు గోమాడా వాసు, ఉపాధ్యక్షుడు మైనార్టీ నాయకులు, హాఫిజ్, మైనారిటీ వార్డు అధ్యక్షుడు మొహమ్మద్ భాషా, సీనియర్ తెలుగు నాయకులు, సహాయ కార్యదర్శి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాలు తగ్గించాలి



**ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ**

**పాడేరు, పెన్ పవర్,నవంబర్ 05:** పాడేరు ఐటీడీఏ పరిధిలో మాతా, శిశు మరణాలు సంభవించకుండా జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ ఆదేశించారు. సికిల్సిలేమియా స్క్రీనింగ్ టెస్ట్‌ల సంఖ్యను పెంచి, వాటి ద్వారా సంభవించే మరణాలను తగ్గించడంపై దృష్టి సారించాలన్నారు.

గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలని బుధవారం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అన్నారు.

పిహెచ్సి పోర్టల్ నందు గర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్లు పూర్తి చేసి, ప్రభుత్వం కల్పించిన వైద్య సదుపాయాలు తప్పనిసరిగా అందించాలని, ?యాంటెనాటల్ కేర్ పరీక్షలను నిర్వహించి, అనారోగ్య సమస్యలను గర్భధారణ ప్రారంభంలోనే గుర్తించి చికిత్స అందించాలన్నారు. ?పిల్లలలో సంక్రమించే మీజిల్స్, గవదబిల్లలు మరియు రుబెల్లాను గుర్తించి, %వీవీ=% టీకా ఇప్పించి ప్రాణాపాయం నుంచి కాపాడాలని ఆదేశించారు.

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. అంతేకాకుండా, ఐటీడీఏ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత, ఆశ్రమ పాఠశాలల్లోని కిశోర బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారి ఆరోగ్య సమాచారాన్ని నమోదు చేయాలని ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ అధికారులను ఆదేశించారు. ?సీడీపీవోలందరూ క్షేత్ర స్థాయి పర్యటనలు చేసి అంగన్‌వాడీలలో టీకాలు సక్రమంగా వేసే విధానం, సంపూర్ణ పోషణ మెనూ అమలు, స్టాక్, రికార్డులను పరిశీలించాలని ఆదేశించారు.

అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో ప్రజలను తరలించడానికి ఫీడర్, 108, 104 అంబులెన్స్‌లను 24 గంటలూ సిద్ధంగా ఉంచాలని, ఆరోగ్య కేంద్రాలలో అవసరమయ్యే మందులు, టెస్టింగ్ కిట్‌లను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ?జిల్లాను మలేరియా రహిత జిల్లాగా మార్చడానికి గ్రామాలలో పంచాయతీ సిబ్బందితో ఫాగింగ్, స్ప్రేయింగ్ నిరంతరం చేపట్టాలన్నారు. మురుగు కాలువలలో నీరు నిల్వలేకుండా చూసుకోవాలని, దోమ తెరలు వాడేలా ప్రజలను ప్రోత్సహించాలన్నారు. అప్పుడే పుట్టిన పిల్లలకు ఆధార్ కార్డులు, జనన ధృవీకరణ పత్రాలు సకాలంలో మంజూరు చేయాలని అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో వెంకటేశ్వర్లు, డీఎంహెచ్‌వో కృష్ణమూర్తి నాయక్, ఐసీడీఎస్ పీడీ ఝాన్సీ రామ్‌పడాల్, జిల్లా మలేరియా అధికారి ఎం.తులసి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు కాఫీఉత్పత్తులు గిట్టుబాటు ధరలు





* ఏజీఎం సూచన
* మాతోట ఎఫ్‌పీఓ సీఈఓ వనమల చిన్నారావు,

**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 5:** గిరిజన రైతులు పండిస్తున్న వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించేలా చర్యలు తీసుకోవాలని ఎఫ్‌పీఓలు కృషి చేయాలని జిల్లా ఏజీఎం సూచించారు. బుధవారం ఆయన చింతపల్లిలో "మా తోట" ఎఫ్‌పీఓ కార్యక్రమాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా కాఫీ పండ్ల ప్రాసెసింగ్ యూనిట్‌ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. 2025-26 సంవత్సరమునకు గాను కాఫీ పండ్లను పార్చిమెంట్ రూపంలో తయారు చేయడానికి మిషన్ ప్రారంభమైంది. అనంతరం ఆయన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌తో సమావేశమై మాట్లాడారు. ఎఫ్‌పీఓలు కాఫీ పండ్ల సేకరణతో పాటు ఇతర వ్యవసాయ పంటల సేకరణపైనా దృష్టి సారించాలని ఆయన సూచించారు. నాబార్డ్ ద్వారా ఎఫ్‌పీఓలకు అన్ని స్థాయిలలో సహాయం అందజేస్తున్నామని, రైతులకు మార్కెట్ పరిస్థితులపై అవగాహన కలిగించి తర్వాతే ధర నిర్ణయించాలన్నారు. ధరలు రైతులకు మేలు చేసే విధంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కూడా సూచించారు. మా తోట ఎఫ్‌పీఓ సీఈఓ వనమల చిన్నారావు మరియు ప్రెసిడెంట్ ఈశ్వరమ్మ మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా గిరిజన రైతుల పండించే కాఫీ పండ్లను కొనుగోలు చేయాలని బోర్డ్ తీర్మానించిందని తెలిపారు. ధరపై సుదీర్ఘంగా చర్చించిన అనంతరం కిలో కాఫీ పండ్లకు60రూ., ధరగా నిర్ణయించామని తెలిపారు.

అదనంగా, ఆర్గానిక్ సర్టిఫికేషన్ కలిగిన రైతులకు కిలోకు 3రూ.,ప్రీమియం ధర చెల్లించాలనే నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. కాఫీ పండ్లను ఎఫ్‌పీఓ కేంద్రానికి తీసుకొచ్చి అప్పగించే రైతులకు రవాణా ఖర్చులు కూడాఅదనంగాచెల్లించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మా తోట, నెల్లూరు సత్యనారాయణ, గంటన్న దొర, ఆంధ్ర కాశ్మీర్, శ్రీధార ఎఫ్ వి సి , బోర్డు అఫ్ డైరెక్టర్స్, గిరి పాల్గొన్నారు



## మద్యం దుకాణం నిర్వహణకు రీ-నోటిఫికేషన్

- నవంబర్ 10 వరకు దరఖాస్తుకు గడువు
- జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆర్ గౌరిశ్వర రావు



**పాడేరు,పెన్ పవర్ నవంబర్ 05:**రాష్ట్ర కమిషనర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, విజయవాడ వారి ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కీలక ప్రకటన వెలువడింది. జి. మాడుగుల మండలంలో మద్యం దుకాణం నిర్వహణకు గాను అధికారులు రీ–నోటిఫికేషన్ జారీ చేశారు. ?ఆసక్తిగల అభ్యర్థులు ఈ దుకాణం నిర్వహణ కోసం జరుగు ఆక్షన్‌లో (వేలం) పాల్గొనాలని కోరుతున్నారు. ఇందుకోసం, వేలంలో పాల్గొనేవారు తిరిగి చెల్లించబడని (Non-refundable) 2,00,000/- (రెండు లక్షల రూపాయలు) చలానా రూపంలో ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేదీ నవంబర్ 10, 2025 సాయంత్రం 05:00 గంటల వరకు అని దజిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆర్. గౌరీశ్వరరావు పేర్కొన్నారు.

అభ్యర్థులు ఈ అవకాశం వినియోగించుకోవాలని, ఆక్షన్‌కు సంబంధించిన ఇతర పూర్తి వివరాల కోసం పాడేరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ వ్రతములు





**గాజువాక: పెన్ పవర్, నవంబర్ 05:**మహా విశాఖ నగర పాలక సంస్థ 65 వార్డ్ బానోజీ తోట గరుడాద్రి కొండపై వెలసిన శ్రీ భూ సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు అత్యంత వైభవంగా ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో నిర్వహించారు .ఆలయ ప్రధాన అర్చకులు అడపాల నరసింహాచార్యులు పర్యవేక్షణలో సత్యనారాయణ స్వామివారికి ప్రత్యేక అలంకరణ భక్తులచే స్వామివారికి వ్రతంలో పూజలు నిర్వహించారు. పౌర్ణమి రోజు సత్యనారాయణమూర్తి వ్రతములు చేయడం ఎంత శుభదాయకం సత్యనారాయణమూర్తి వ్రతం చేయడం వల్ల గృహప్రవేశంలు వివాహ ది శుభకార్యాలకు సత్యనారాయణ వ్రతం మొదటి పూజ ఈ పూజలో పాల్గొన్న భక్తుగా అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంటారండి భక్తుల ప్రగాఢ విశ్వాసమని తెలియజేశారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసం పౌర్ణమి రోజు సత్యనారాయణ వ్రతాలు చేయడం ఎంతో శుభదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు ఆలయ విరాళాలు ఇచ్చిన దాతలు అందరూ పాల్గొన్నారు.

## ఆరనీకుమా కార్తీక దీపం..!





- మత్స్య లింగేశ్వరుణ్ణి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన. పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి

**పెన్ పవర్, హుకుంపేట నవంబర్ 05:** అల్లూరి జిల్లా లోని ప్రముఖ పుణ్య క్షేత్రం మత్స్య గుండం శ్రీ శ్రీ మత్స్య లింగేశ్వర స్వామి వారిని కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం తెల్లవారుజామున పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, ఇంచార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, వారికీ ఆలయ ప్రధాన అర్చకులు స్వామి వారి తీర్ద ప్రసాదాలను అందజేయగా,పంచాయతీ సర్పంచ్ మఠం శాంత కుమారి ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు, ఈ సందర్బంగా ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ మొదటి సారి స్వామి వారిని దర్శించుకోవడం చాలా ఆనందం గా ఉందన్నారు,ఇక్కడ ప్రకృతి, వాతావరణం ఆధ్యాత్మికతను విరజల్లెల చేస్తుందన్నారు,మానసిక ప్రశాంతతకు నిలయం గా మత్స్య గుండం దేవాలయం ఉందని ఆమె అన్నారు,అంతకుముందు హుకుంపేట సీఐ సన్యాసి నాయుడు, ఎస్ఐ సూర్య నారాయణ భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని సిబ్బంది సూచనలు జారీ చేశారు, ప్రమాదకర ప్రదేశలకు భక్తులు వెళ్లకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించి భద్రత ఏర్పాట్లు పరిశీలించారు,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణి చేసారు,ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు పాంగి మత్స్య కొండ బాబు, మఠం సింహ చలం నాయుడు, మఠం రామ్ బాబు, అంగనైని ఆనంద్, అల్లంగి బాలయ్య, చెట్టి హరినాథ్, ఉల్లి వెంకట ప్రసాద్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, నవంబర్ 5 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం, ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహలక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలంలో స్వామివారి నిత్య కల్యాణ మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. దేవస్థానం పరిసరాలు పుష్పాలంకరణలతో, మంగళ వాయిద్యాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో కలిసి మండపంలో అధిష్టింపజేశారు.

తదనంతరం పాంచరాత్రాగమశాస్త్రం ప్రకారం విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం లతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

**ఆచారసాంప్రదాయ ప్రకారం జరిగిన పూజావిధులు..**

సాంప్రదాయ పద్ధతిలో కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర%-%బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాల వేడుకలు భక్తి ఉత్సాహాల మధ్య సాగాయి. అర్చక స్వాములు మంత్రోచ్చారణల నడుమ మంగళాశాసనాలు చేస్తూ దివ్య దంపతులపై పుష్పాలు చల్లగా, మంత్రపుష్పంతో సేవను ముగించారు. భక్తులు తమ గోత్రనామాలతో సంకల్పం చెబుతూ స్వామివారి దివ్య కల్యాణోత్సవంలో భాగస్వాములయ్యారు. అనంతరం వారికి వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

**ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తుల ఆనందం..**

స్వామివారి నిత్య కల్యాణం ప్రత్యక్షంగా వీక్షించిన భక్తులు పరమానందం వ్యక్తం చేశారు. నృసింహ స్వామి దంపతుల దివ్య కల్యాణ దృశ్యం చూసే భాగ్యం కలగడం పుణ్యఫలం అని భక్తులు పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం అంతరాలయ దర్శనం భక్తులకు కల్పించారు. మంగళవాయిద్యాలు, వేదఘోషాలు, జై జై నృసింహ నారాయణా నినాదాలతో సింహాచలం పరిసరాలు మార్మోగాయి. కార్యక్రమాన్ని సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి పర్యవేక్షించారు. సేవలో పాల్గొన్న అర్చకులు, సిబ్బంది, వేద పండితులు, స్వామివారి సేవకులు విశేషంగా కృషి చేశారు.

## కార్తీకపౌర్ణమి సందర్భంగా ఓమౌజయః ఏకోపాసన మహా ధర్మం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "వందనం ఓమౌజయాః అన్నదాన మహోత్సవం"

పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ ఆలయం ప్రాంగణంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది.





**పాడేరు,పెన్ పవర్,నవంబర్ 5:**శ్రీ శ్రీ శ్రీ పరమపూజ్య మహాగురు ఆది పరబ్రహ్మ జైమహావిభోశ్రీ వారి ఆశీస్సులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని మహాగురువారి దివ్య ప్రసాదాన్ని స్వీకరించారనీ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల రెవెన్యూ అధికారి డి. అరుణ్ చంద్ర చేతుల మీదుగా 2026వ సంవత్సర నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది

ఈ కార్యక్రమం నిర్వహించడానికి, సహాయ సహకారాలు అందించిన ఆలయ కమిటీ సభ్యులకు, సేవకులకు సంస్థ నిర్వాహకులు, సత్యోమౌజయులు ధన్యవాదాలు తెలిపారు.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 5:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం చింతపల్లి మండల కేంద్రంలో వైసీపీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం" ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అల్లూరి సీతారామ రాజు జిల్లా వైసీపీ అధ్యక్షులు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ ప్రజా సేవా వ్యవస్థను బలోపేతం చేయడంలో వైసీపీ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని తమ సంతకాలు చేయడం ద్వారా వైసీపీ ప్రజా ఉద్యమానికి మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయతీ నుండి పాడేరు అసెంబ్లీ వైసీపీ వాణిజ్య విభాగ అధ్యక్షుడు వనపల రాజేష్, మండల వైసీపీ కార్యదర్శి పొత్తూరూ గంగరాజు, వంచుల పంచాయతీ అధ్యక్షుడు అరడా సత్తిబాబు, బూడిద జానకిరావు, చిట్టిబాబు తదితర నాయకులు ఉత్సాహంగా సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కుంబిరిపడలో జన్ జాతీయ దినోత్సవం - ఎంపీడీవో



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 05.**మండల పరిధిలో గల మాకవారం పంచాయతీ కుంబిరిపడ గ్రామంలో బిర్సా ముండా 150వ జయంతి జన్ జాతీయ దినోత్సవం పంచాయితి కార్యదర్శి వి చిన్నాన్న ఆధ్వర్యంలో ఆయన చేసిన సేవలను గుర్తించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఎంపీడీవో కే ధర్మారావు మాట్లాడుతూ బిర్సా ముండ జయంతి సందర్భంగా గిరిజన గౌరవ దినోత్సవం పేరిట దీని నిర్వహిస్తున్నమన్నారు. స్వాతంత్ర సమరంలో బిర్షముండా పోరాటాలను ఆయన చేసిన సేవలను ఎంపీడీవో గుర్తు చేశారు. ప్రతి ఒక్క గిరిజనులు బిర్సముండకు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పలు సూచన సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి చిన్న బాపూజీ దేశం పార్టీ నాయకులు ఎన్ గోపాలరావు జి రఘు నాథ్ గ్రామస్తులు రామదాసు క్రాంతి కుమార్ ప్రహ్లాద్ చందర్ రావు మోహన్ రావు లతో పాటు మహిళలు పాల్గొన్నారు.

# ఉద్యోగ మోసం కేసులో ఐదుగురి అరెస్ట్ - 91 లక్షల రూపాయల మోసం బట్టబయలు



**గాజువాక:పెన్ పవర్,నవంబర్ 5:** ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువ దంపతులను మోసం చేసిన కేసులో గాజువాక పోలీసులు ఐదుగురిని అరెస్ట్ చేశారు. నిందితులు 91 లక్షల 36 వేల రూపాయలు తీసుకొని మోసం చేసినట్లు పోలీసులు తెలిపారు.

గాజువాక చట్టివాని పాలెం రోడ్డులో నివసించే సినగం అలేఖ్య వయసు 24 సంవత్సరాలు , ఆమె భర్త వినాయకరావు, సెప్టెంబర్ 30, 2025న గాజువాక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని. అలేఖ్య డయాలసిస్‌లో డిప్లొమా చేసి ప్రస్తుతం నర్సింగ్ చదువుతుండగా, ఆమె భర్త బి.టెక్ పూర్తిచేసి ఉద్యోగం కోసం చూస్తున్నారు. ఈ దంపతులకు మంచి ఉద్యోగం కల్పిస్తామని చెప్పి బంధువులు మోసం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని పోలీసు తెలిపారు.

మచ్చ సజిని, మచ్చ వెంకట నారాయణ దంపతులు విశాఖ స్టీల్ ప్లాంట్‌లో పర్మినెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి నమ్మబలికి. ఒక్కో వ్యక్తికి 50 లక్షలు చెల్లిస్తే సంవత్సరం లోపే ఉద్యోగం పక్కా అవుతుందని, అంతేకాకుండా డబ్బుపై వడ్డీ కూడా ఇస్తామని హామీ ఇచ్చారని,వీరిని నమ్మిన అలేఖ్య దంపతులు 2023 ఏప్రిల్ నుండి 2024 ఆగస్టు వరకు మొత్తం 91,36,500 అక్షరాల తొభై ఒక లక్ష ముఫై ఆరు వేల ఐదువందల రూపాయలు చెల్లించారని

ఏ 1 – మచ్చ సజిని వయసు 37 సంవత్సరాలు గృహిణి, శ్రీహరిపురం

ఎ 2 – మచ్చ వెంకట నారాయణ వయస్సు 40 సంవత్సరాలు , ట్రాన్స్‌పోర్ట్ సూపర్‌వైజర్, శ్రీహరిపురం

ఏ 3 – సీరాపు షన్ముఖ ఆదిత్య కుమార్ వయస్సు 20 సంవత్సరాలు విద్యార్థి, పెదగంట్యాడ

ఏ 4 – సీరాపు రామ్‌ప్రసాద్ వయస్సు 24 సంవత్సరాలు జొమాటో డెలివరీ బాయ్, పెదగంట్యాడ

ఏ 5 – సీరాపు అనిత వయస్సు 41 సంవత్సరాలు గృహిణి, పెదగంట్యాడ

సజిని ఏ1 కు 19.18 లక్షలు,వెంకట నారాయణ ఏ2 6.02 లక్షలు,ఆదిత్య కుమార్ ఏ3 కు15.02 లక్షలు,రామ్‌ప్రసాద్ ఏ4 కు 6.43 లక్షలు, అనిత ఏ 5 కు 6.96 లక్షలు

డబ్బు ఫోన్ పే, బ్యాంక్ ట్రాన్స్‌ఫర్, సీడీఎం మరియు నగదు రూపంలో చెల్లించారని.

మొదట్లో హామీలు ఇస్తూ మోసం చేసిన నిందితులు, చివరికి ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి పరారయ్యారని, విచారణలో వారు ఆ డబ్బుతో శ్రీహరిపురం, పెదగంట్యాడ ప్రాంతాల్లో ఇళ్లు, లారీ ట్రైలర్లు కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారని తెలిపారు.

బాధితులు ఫిర్యాదు మేరకు సెప్టెంబర్ 30 తేదీ 2025న కేసు నంబర్ 440/2025 పోలీసులు కేసు నమోదు చేసి,, విచారణ జరిపి నవంబర్ 4న పెదగంట్యాడలో నిందితులందరినీ అరెస్ట్ చేశామని. మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని నిందితులు నేరాన్ని ఒప్పుకున్నారని తెలిపారు

కేసులో ఇంకా 8 మంది సహ నిందితులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారిని కూడా త్వరలో అరెస్ట్ చేస్తామని . మోసపూరితంగా కొనుగోలు చేసిన ఆస్తులను స్వాధీనం చేసుకుని, బాధితురాలికి డబ్బు తిరిగి వచ్చేలా చర్యలు తీసుకుంటామని గాజువాక పోలీసులు పేర్కొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాలకు డబ్బులు అడగడం చట్టవిరుద్ధం. ఎవరు డబ్బు అడిగినా అది మోసమే. ఇలాంటి సంఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని

ఎ. పార్ధ సారథి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, గాజువాక పోలీస్ స్టేషన్, విశాఖపట్నం సిటీ కోరారు.

## 9 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్...!

* 11,300 నగదు స్వాధీనం



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 5:** మండలంలోని దొడ్డవరం గ్రామంలో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం రాత్రిముందస్తు సమాచారం మేరకు దొడ్డవరం గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి తొమ్మిది మందిని అరెస్టు చేసినట్లు వారి వద్ద నుండి 11300 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ తెలిపారు.

## కళాశాల విద్యార్థినులకు కరాటే వస్త్రాల పంపిణీ



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 5 :** పి.యం ఉష పథకంభాగంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థునులకు కరాటి వస్త్రాలు పంపిణీ చేశారు. బుధవారంమండలంలోనిమర్రిపాలెం ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా" కె.సుధ, పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. వి. చిట్టబ్బాయి ఆధ్వర్యంలో పి ఎం. ఉషా పథకంలో భాగంగా మర్రిపాలెం కళాశాల 50 మంది విద్యార్థినులకు కరాటే వస్త్రాల పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సెల్ఫ్ డిఫెన్స్ కోచ్ పాండురాజు మాట్లాడుతూ... విద్యార్థినులకు శారీరక దృఢత్వం, ఆత్మరక్షణ ప్రాముఖ్యతపై వివరించారు. కరాటే సాధన ద్వారా ఆత్మవిశ్వాసం మరియు శారీరక సామర్థ్యం పెంపొందుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.వి.కె.టి మహలక్ష్మి, పీడీ ఎల్.రమణమ్మ, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## వంచులలో ఘనంగా ఉసిరి నోము పండుగ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 5:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని వంచుల గ్రామంలో గ్రామస్తులు ఉసిరి నోము పండుగను అత్యంత భక్తి, శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసం పౌర్ణమి నాడు గ్రామంలోని ఉసిరి చెట్టు వద్ద సీతారాముల చిత్రపటాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈసారి కూడా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు, నోములు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి లండ రామకృష్ణ, గ్రామ పెద్ద లొంజా గణపతి,లండ నారాయణ రావు, శోర్ద సింహాద్రి మరియు పొత్తురు రాంబాబు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న ఎంపీటీసీ భీమారావు

**పరామర్శించిన దామనపల్లి సర్పంచ్ కుందరి రామకృష్ణ**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ నవంబర్ 5:** అల్లూరి సీతారామ రాజు జిల్లా దామనపల్లి పంచాయతీ ఎంపీటీసీ భీమారావు అనారోగ్యంతో విశాఖపట్నంలోని కెజిహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనను దామనపల్లి పంచాయతీ సర్పంచ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కోశాధికారి కుందరి రామకృష్ణ మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా భీమారావు యొక్క ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుండి తెలుసుకొని, ఆయనను ధైర్యం చెబుతూ "నువ్వు ధైర్యంగా ఉంటే త్వరగా కోలుకుంటావు. కుటుంబ సభ్యులు, ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ నీతోనే ఉంటాయి" అని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మాజీ చింతపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ ఆరుకు యిర్మీయా,దామనపల్లి పంచాయతీ యువత ప్రధాన కార్యదర్శి సింగరి నూకరాజు పాల్గొన్నారు.

## భారత విద్యార్థి ఫెడరేషన్ మహాసభ విజయవంతం

మండల ఎస్ఎఫ్ఐ నూతన అధ్యక్ష, కార్యదర్శులు ఏక గ్రీవంగా ఎన్నిక.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 05.** ఎస్ఎఫ్ఐ ముంచంగిపుట్టు మండల మహాసభ విజయవంతంగా కొనసాగిందని గిరిజన సంఘం అధ్యక్షుడు ఎంఎం శ్రీను అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ముంచంగిపుట్టు ఎస్ఎఫ్ఐ మండల మహాసభల్లో నూతన మండల నూతన మండల సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. విద్యార్థుల ఉద్యమం అనేది ఈరోజు రేపటికి కాదు సుమారుగా 55 సంవత్సరాలు నుండి విద్యార్థులకు ఉన్న హక్కుల చట్టాల కోసం వారి సమస్యల పరిష్కార కోసం పోరాటం చేస్తూనే ఉన్నమన్నారు. విద్యార్థులను ఉద్యమించడంలోనే కాకుండా చదువుల్లో ఎదురయ్యే సమస్యల కోసం విద్యార్థుల ఫీజు రియిమెంబర్స్ మెంట్ కోసం, విద్యార్థి స్కాలర్షిప్, కళాశాల అధ్యాపకులు వసతి గృహాలు, విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు అందరికీ ఉచిత చదువు అందాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘములో నిరంతరం కృషి చేస్తూనే ఉందన్నారు. కాబట్టి కాలేజీకి చదువుకోడానికి వచ్చిన ప్రతి విద్యార్థులు మంచి గా చదువుకోవాలని చదువు అనేది ఆయుధం లాంటిది అని అన్నారు. చదువు నడిపిస్తుంది, పోరాడుతుంది కాబట్టి విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలు కలిగి ఉండడం చాలా ముఖ్య మన్నారు. సమస్యను పోరాటంతోనే సాధించు కోవచ్చు అని తెలిపారు. మనకున్న హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీరం చేయడానికి సిద్ధంగా ఉన్న నేపథ్యంలో విద్యారంగంపై పోరాటం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి దీటుగా ఎదురు వెళ్లి సమస్యలుతో రిజర్వేషన్లను హక్కులను సాధించుకోవాలంటే పోరాటంచేస్తేనే ప్రభుత్వం జిల్లా అధికార యంత్రం గా దిగివచ్చి సమస్య పరిష్కరిస్తుందన్నారు. విద్యార్థిని విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ మండల మహాసభల్లో అధ్యక్ష కార్యదర్శులు పవన్ చంద్, భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ మండల కన్వీనర్, కో కన్వీనర్లు గా మామిత ప్రియ, మల్లేశ్వరి, కౌసల్య, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడుగా చరణ్, జాయింట్ సెక్రెటరీ సోమేశ్ ఎన్నికయ్యారు. ఎస్ఎఫ్ఐ నాయకులు గా నూతన మండల కమిటీ సభ్యులు వారి అప్పగించిన పనిని ఖచ్చితంగా నిర్వర్తించాలని, విద్యార్థుల సమస్యల కోసం పోరాడుతూ ఎస్ఎఫ్ఐ నాయకులుగా ముందు చదువుతో పాటు విద్యార్థులు సమస్య పై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఎఫ్ఐ అల్లూరి జిల్లా అధ్యక్షులు ఎస్ఎఫ్ఐ కార్తీక్ శ్రీను కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు ఈశ్వరి, గిరిజన సంఘం నాయకులు రాందాస్, ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు సరస్వతి, సరోజిని, నితీసా, స్వాతి, విష్ణువర్ధన్, రామ్ చరణ్ అరుణ్ కుమార్, బృంద, సుకుదేవ్, విద్యార్థిని విద్యార్థులు సుమారుగా సుమారుగా 50 మంది పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం జగన్ పెద్ద సోదరడుకు నివాళులు అర్పించిన నాయకులు , కుటుంబ సభ్యులు





**కూర్మాన పాలెం :పెన్ పవర్, నవంబర్ 05:** జివియంసి 87వ వార్డ్ పరిధి రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం పెద్ద సోదరడు పెద్ద కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నాయకులు కూటమి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామయ్య, 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, 87వ వార్డు అధ్యక్షుడు విజయరామరాజు, గంధం వెంకట్రావు,బొండా ఎల్లాజీ,ఇల్లపు రాము, కాదా శ్రీను,కర్రి నరసింగరావు , బెల్లంకొండ రాజన్న రాజ, పావాడ రమణమూర్తి, ఆనంద్ కుమార్,బాలు నాయుడు, జాన్ రమేష్, బొండా సూర్యనారాయణ, కళ్లేపల్లి శ్రీనివాసవర్మ,దాలయ్య, పాల్, సుందర్ సునీల్, పరమానందం, సుందరపు అప్పలరాజు, కర్రి రాజు, బొండా అప్పలనాయుడు,బొండా మహేష్, హనుమంతు,ప్రసాద్, గోవిందా, కృష్ణ, అన్నదమ్ములు అక్క చెల్లెలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాడేరు వేదికగా వాలంటీర్ల జయభేరి - భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 5:** అల్లూరి సీతారామ రాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని వాలంటీర్లు పాడేరు కేంద్రంగా నిర్వహించనున్న "వాలంటీర్ల జయభేరి" కార్యక్రమంలో భారీగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈనెల 7వ తేదీ శుక్రవారం పాడేరు పట్టణంలో జరగనున్న ఈ కార్యక్రమానికి, గూడెం కొత్తవీధి మండలంలోని గ్రామ, వార్డు వాలంటీర్లు అందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ఐక్యతను చాటుకోవాలని రింతాడ గ్రామ వార్డు వాలంటీర్ల అధ్యక్షుడు మరియు పీసా ఉపాధ్యక్షుడు గెమ్మెలి కోటి బాబు పిలుపునిచ్చారు. వాలంటీర్లు ప్రభుత్వ సేవల్లో కీలకపాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి జీవనోపాధి, భద్రతపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. వేలాదిగా పాల్గొని వాలంటీర్ల హక్కులు, గౌరవం కోసం ప్రభుత్వాన్ని నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశ ఏర్పాట్లలో వార్డు వాలంటీర్ల కార్యదర్శి దేశగిరి మురళీమోహన్, వానింటి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై ప్రతి శుక్రవారం ప్రతి నియోజకవర్గంలో గ్రీవెన్స్ నిర్వహించాలి



- ఎవరైనా పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తే చర్యలు తప్పవు
- క్రమశిక్షణతో పని చేయండి. నవంబర్ 15వ తేది లోపు గ్రామ స్థాయి నుండి నియోజకవర్గ కమిటీల వరకు నియామకాలు పూర్తి కావాలి
- కూటమి నాయకులతో సఖ్యతగా, సమిష్టిగా కలుపుకుంటూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- పార్టీ నాయకులతో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు టెలీ కాన్ఫరెన్స్

**గాజువాక పెన్ పవర్ నవంబర్ 05** నియోజకవర్గాల్లో సరిగ్గా గ్రీవెన్స్ నిర్వహించడం లేదని, నాయకులు ప్రజల సమస్యలు సరైన రీతిలో పరిష్కరించివుంటే మంత్రి లోకేష్ ప్రజాదర్బార్ కు 4వేల మంది ఎందుకు వస్తారు అని నాయకులతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు మండిపడ్డారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పర్యటించిన ఆయన పార్టీ ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలతో ఆయన మాట్లాడుతూ. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఇకపై ప్రతి శుక్రవారం ప్రతి నియోజకవర్గంలో గ్రీవెన్స్ నిర్వహించాలి అని ఆదేశించారు. ఇక అదే రోజు స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని కోరారు. నవంబర్ 15వ తేది లోపు నియోజకవర్గ కమిటీల నుంచి గ్రామ స్థాయి కమిటీల వరకు పార్టీ నియామకాలు పూర్తి చేయాలని డెడ్ లైన్ విధించారు. 15వ తేది లోపు పూర్తి చేయలేకపోతే జాతీయ అధ్యక్షుడు ఎదుట హాజరుకావాల్సి ఉంటుందని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అంటే ఒక సంస్కృతి. క్రమశిక్షణకు మారు పేరు తెలుగుదేశం పార్టీ. కొందరి నాయకుల వలన పార్టీకి చెడ్డపేరు వస్తుందని, పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి నాయకులు వారి ప్రవర్తన మార్చుకోవాలని, మరలా పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో పార్టీ నాయకులు సఫలం కావాలి, దానికి తగ్గట్టు నియోజకవర్గాల్లో కార్యక్రమాల్లో నిర్వహిస్తూ. క్యాడర్ ను కలుపుకుంటూ క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలని సూచించారు. కూటమి నేతల మధ్య విభేదాలు సృష్టించేందుకు వైసీపీ ప్రయత్నిస్తుంది. అందరూ సఖ్యతతో పనిచేయాలి. సంయమనం పాటించండి. సోషల్ మీడియాలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టండంతో పాటు వైసీపీ దుష్ప్రచారాలకు ప్రజలు ప్రభావితం కాకుండా వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత మీపై ఉందని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పని చేయండని కోరారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, జోనల్, పార్లమెంట్, నియోజకవర్గ ఇంచార్జులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ దువ్వాడలో “క్రైమ్ ఇష్యూస్ - 2025 పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం







**కూర్మన్నపాలెం : పెన్ పవర్, నవంబర్ 05**
దువ్వాడ విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అటానమస్, దువ్వాడ కళాశాలలో నేషనల్ సర్వీస్ స్కీమ్ మరియు స్టూడెంట్ యాక్టివిటీ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో క్రైమ్ ఇష్యూస్ -2025 పేరుతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నవంబర్ 5, 2025న నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సుమారు 250 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ కె. శ్రీనివాసరావు , ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, క్రైమ్ బ్రాంచ్ సౌత్, విశాఖపట్నం , కె. నర్సింహారావు , సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కుర్మానపాలెం హాజరై విద్యార్థులను ఉద్దేశించి విలువైన సందేశం అందించారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి. ఈ అలవాటు వ్యక్తి ఆరోగ్యాన్నే కాక సమాజాన్ని కూడా దెబ్బతీస్తుంది. అలాగే డిజిటల్ యుగంలో డిజిటల్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తగా ఉండాలిఅని చెప్పారు. అలాగే ఆయన పాక్సో చట్టం గురించి మాట్లాడుతూ, చిన్నారుల రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ చట్టం గురించి ప్రతి యువకుడు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా, డిజిటల్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో వ్యక్తిగత డేటా భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. సుధాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల విద్యార్థుల అవగాహన కలిగి ఉండి తమ తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు వివరించాలని కోరారు. విద్యార్థులు సామాజిక బాధ్యతతో ప్రవర్తించి, నైతిక విలువలను పాటిస్తే దేశ భవిష్యత్తు మరింత సురక్షితంగా ఉంటుంది అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో భాగంగా రెక్టర్ డాక్టర్ వి. మధుసూధన రావు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలు మరియు డిజిటల్ నేరాల వంటి సమస్యలపై జాగ్రత్తగా ఉండాలి. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకం,అని విద్యార్థులకు విశదీకరించారు.
ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా సమన్వయం చేసిన డా. పి. సన్యాసి రావు ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్, సి. హెచ్. శివరామ కృష్ణ డీన్ స్టూడెంట్ స్టూడెంట్ ఎఫైర్ ,. డి. శ్రీవంతి అసోసియేట్ డీన్ స్టూడెంట్ ఎఫైర్ కార్యక్రమం విజయవంతం కావడానికి కీలకంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జె. సుధకార్ , రెక్టర్ డాక్టర్ వి. మధుసూధన రావు డీన్స్, వివిధ విభాగాదిపతులు, అధ్యాపకులు ఇంతటి గొప్ప అవకాశం విద్యార్థులకు ఇచ్చిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. శ్రీనివాసరావు మరియు కె. నర్సింహారావుని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.



# రింతాడలో వైసీపీ పంచాయతీ నూతన కమిటీలు ఏర్పాటు



**కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతం**

**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, నవంబర్ 5:** అల్లూరి సీతారామ రాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని రింతాడ పంచాయితీలో వైసీపీ ఆధ్వర్యంలో నూతన కమిటీలు ఏర్పాటుతో పాటు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. వైఎస్సార్సీపీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా పార్టీ అధ్యక్షులు,పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు సూచనలతో ఈ కార్యక్రమం జరిగింది. జీకే వీధి వైసీపీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్, ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో, స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి అధ్యక్షతన పంచాయితీ కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పంచాయితీ స్థాయి నూతన కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డాయి. పంచాయితీ అధ్యక్షుడుగా సోబోయి రామమూర్తి, మహిళా విభాగం అధ్యక్షురాలుగా కిలో ఈశ్వరమ్మ, రైతు విభాగం అధ్యక్షుడుగా దేశగిరి వీరన్న పడాలు, యూత్ విభాగం అధ్యక్షుడుగా కొయ్యం రాంబాబు, వాలంటీర్ విభాగం అధ్యక్షుడుగా గెమ్మెల కోటి బాబు, క్రిస్టియన్ విభాగం అధ్యక్షుడుగా పలాసి చిన్నారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తరువాత ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా “కోటి సంతకాల సేకరణ” కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్, ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ, వైసీపీని గ్రామ స్థాయి నుండి మరింత బలోపేతం చేసి, 2029లో వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలన్నది తమ లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలను పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రాష్ట్ర మైనార్టీ విభాగ కార్యదర్శి షేక్ మజీద్, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు వనపల రాజేశ్, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడు లంబసింగి రమేశ్, మండల ఉపాధ్యక్షుడు వంతల అరుణ్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు వంతల చంటి బాబు, పాంగి చందర్‌రావు, కార్యదర్శులు మువ్వల చిన్నబ్బాయి, పొత్తూరూ గంగరాజు, యువజన అధ్యక్షుడు కొర్ర బాబి, సోషల్ మీడియా అధ్యక్షుడు పాతూను లక్ష్మణ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కంకిపాటి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. రింతాడ పంచాయితీ పరిధిలోని ఈదుల బంద, అసరడ, కడుగుల, ఏబులం, పనసలొద్ది, కాకరపాడు, కోరపల్లి గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, నవంబర్ 5:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం చింతపల్లి మండల కేంద్రంలో వైసీపీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా “కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం” ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్లూరి సీతారామ రాజు జిల్లా వైసీపీ అధ్యక్షులు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ ప్రజా సేవా వ్యవస్థను బలోపేతం చేయడంలో వైసీపీ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని తమ సంతకాలు చేయడం ద్వారా వైసీపీ ప్రజా ఉద్యమానికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయతీ నుండి పాడేరు అసెంబ్లీ వైసీపీ వాణిజ్య విభాగ అధ్యక్షుడు వనపల రాజేష్, మండల వైసీపీ కార్యదర్శి పొత్తూరూ గంగరాజు, వంచుల పంచాయతీ అధ్యక్షుడు అరడా సత్తిబాబు, బూడిద జానకిరావు, చిట్టిబాబు తదితర నాయకులు ఉత్సాహంగా సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడి ప్రాణాలను కాపాడిన అగ్రికల్చర్ అసిస్టెంట్‌కి అభినందనలు



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, నవంబర్ 5:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి 2 సచివాలయం అగ్రికల్చర్ అసిస్టెంట్ సాగిన కృష్ణ గుండెపోటుతో అపస్మారక స్థితిలో పడిపోయిన ఉపాధ్యాయుడిని సిపిఆర్ ద్వారా ప్రాణాలు కాపాడిన విషయం మంగళవారం కె. వెదురుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ప్రతిభావంతమైన ప్రయత్నాన్ని చూసి, ఆశాఖ అధికారులు కృష్ణను బుధవారం దుస్సాల్వతో సన్మానించి అభినందించారు. ఉపాధ్యాయుడుకి గుండెపోటు రావటంతో ఆ క్లిష్ట సమయంలో చాకచక్యంగా వ్యవహరించిన అగ్రికల్చర్ అసిస్టెంట్ కృష్ణాను వ్యవసాయ శాఖ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎడిఎ టి. మధుసూదన్ మరియు గూడెం కొత్త వీధి మండల వ్యవసాయ శాఖ అధికారి డి. గిరిబాబు పాల్గొని కృష్ణను సన్మానించారు. మరియు ఉపాధ్యాయుడి ప్రాణాలను కాపాడిన గొప్ప సహాయం గురించి ప్రశంసించారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ కృష్ణ వెంటనే, ధైర్యవంతమైన చర్యతో ఒక జీవితాన్ని రక్షించడంతో, సమాజంలో ఆదర్శం నిలిచినట్లు అధికారులు తెలిపారు.

## బ్రిడ్జి నిర్మాణానికి 2 రెండు కోట్లు నిధులు మంజూరు

- కలెక్టర్ పరిశీలన
- సర్పంచ్ సన్యాసమ్మ



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 05 :-** చింతపల్లి మండలం బెన్నవరం పంచాయతీ పరిధిలో నిర్మించాల్సిన వంతెన (బ్రిడ్జ్) పనులు త్వరలో ప్రారంభమవనున్నాయి. ఈ వంతెన నిర్మాణంపై జిల్లా కలెక్టర్‌ను బెన్నవరం సర్పంచ్ బచ్చేల సన్యాసమ్మ సోమవారం పాడేరు వెళ్లి కలిశారు. సర్పంచ్ అభ్యర్థనపై కలెక్టర్ వెంటనే స్పందించి బెన్నవరం గ్రామానికి వచ్చి స్థలాన్ని పరిశీలించారు. వంతెన పనులు త్వరితగతిన చేపట్టేలా చర్యలు తీసుకుంటానని ఆమెకు హామీ ఇచ్చారు. గతేడాది ఈ బ్రిడ్జ్ నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు కలెక్టర్ గుర్తుచేశారు. కలెక్టర్ గ్రామానికి వచ్చి బ్రిడ్జిని పరిశీలించడంపై గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అరకు ఉపాధ్యక్షుడు పూజారి నారాయణమూర్తి, టిడిపి బూత్ ఇన్‌చార్జి మరిగల చంటిబాబు, పూజారి నాగేశ్వరరావు, జనసేన నాయకులు వంతల రాజబాబు, కారేగి మచ్చ రాజు, బీజేపీ నాయకులు ఉల్లి రమణ, సాంబశివ, టిడిపి నాయకులు గొల్లూరి శంకర్రావు, జరత రాజేంద్ర, శోభ, నూకరాజు, వార్డు సభ్యులు మువ్వల సత్తిబాబు, మువ్వల నాగేశ్వరరావు, గెమ్మెల యోసేపు, గాడుతూరి జీవరత్నం, బూడిదే నూకరాజు, ముళ్ల త్రినాదులు, మూర్ల బాలరాజు, తామర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి మండల కేంద్రంలో కోటి సంతకాలు సేకరణ

- మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా
- పాడేరు శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు







**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 5 :-** చింతపల్లి మండల కేంద్రం ముత్యాలమ్మ గుడి ఆవరణలో కోటి సంతకాల సేకరణలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమం కోటి సంతకాలు సేకరణ రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు కోటి సంతకాల కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రజలకు సంతకాలు సేకరించిన మండల నాయకులుఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ప్రభుత్వ హయాంలో ఒక మంచి ఆలోచనతో పేద ప్రజలకు మంచి చెయ్యడం కోసం మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టారు కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఒక విజనరీ సిఎం అని చెప్పుకుంటున్న చంద్రబాబు నాయుడు పేదవాడు పొట్ట కొట్టడానికి ఈ కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు అమ్మేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు, మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గవర్నర్ గారికి కోటి సంతకాలు సేకరణ చేసి అందజేసే కార్యక్రమం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టారు, ఈ కార్యక్రమానికి అల్లూరి జిల్లాలో ప్రతి పంచాయతీ మారుమూల గ్రామాల్లో ఈ కూటమి చేస్తున్న తీరుపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వచ్ఛందంగా వచ్చి మద్దతు తెలిపి సంతకాలు చేస్తున్నారని శాసన సభ్యులు అన్నారు.బి ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాభు అనూష దేవి, జడ్పీటీసీ పోతురాజు బాలయ్య, మండల పార్టీ అధ్యక్షులు పాంగి గణబాబు, వైస్ ఎంపీపీ గోపీనాయిక శారదా, సర్పంచ్ దూరియ పుష్పలత , ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బుసారి క్రిష్ణరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జల్లి అలియారాణి, స్థానిక ఎంపీటీసీ లు ధారలక్ష్మి, జయలక్ష్మి, మండల ఉపాధ్యక్షులు వనగల బెన్ని బాబు, పి బెన్నీ స్వామి, జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షులు లోచలి ప్రసాద్, జిల్లా సంస్కృతిక విభాగం అధ్యక్షులు కొర్ర రఘునాథ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతాడ అప్పారావు,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సందక తాతారావు, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు లకే సాగర్, ఎంపీటీసీలు బచ్చులి మచ్చమ్మ,కొర్ర సూరిబాబు, గేమ్మెలి సోనీ, లువ్వభు మీన కుమారి, తాంబేలి మోహన్ రావు, జర్త రూతు. మఠం రాజులమ్మ, పొట్టిక లోవరాజు,వనుము పద్మ, రావుల నాగమణి సర్పంచులు కొర్రా రమేష్ నాయుడు,వైస్ సర్పంచ్ ఆగురు కోటేశ్వరరావు,సల్మితి లక్ష్మయ్య, గెమ్మెలి లలిత, పాంగి లక్ష్మి, సమిడి గోపాల్, కొర్ర శాంతి కుమారి, వంతల మహేశ్వరి, వనగల సోమరత్నం, వనుము రమణమ్మ,సాగిన గంగన్న పడాల్, కవెర్ల రామారావు, మూత శ్రీను. కిట్లంగి కృష్ణ, వేములపూడి పరమేశ్వరరావు, సుంద్రు చిన్నబ్బాయి, కోరాబు కరుణానిధి,పడాల్ సత్తి బాబు, చిందాడధార బాబు , పెదపూడి నాగేశ్వరరావు, అరడా గంగన్నాదొర, కిలో చైతన్య, కంకిపాటి రమణ, కావడం ఈశ్వరరావు, లోచల రాజారావు, గేమ్మెలి సింహాచలం, కావడం రామారావు, వంతాల రాజు బాబు, వంతాల మంజు, జిల్లా భీమరాజు, వెలుసూరి సన్యాసిరావు, పుత్తూరు అప్పన్న, పాంగి సుబ్బారావు మండల మహిళా విభాగ అధ్యక్షురాలు,మల్లంగి సంధ్యారాణి,కేపరి రాంబాబు రైతు విభాగ అధ్యక్షులు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు పసుపులేటి మత్స్యలింగం, క్రిస్టియన్ విభాగ అధ్యక్షులు,కొర్ర సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు, పెద్దపుడి నాగేశ్వరరావు, బీసీ సెల్ అధ్యక్షులు అప్పలనాయుడు, వాణిజ్య విభాగం అధ్యక్షులు గొలుసు సురేష్, పంచాయితీ రాజ్ విభాగం అధ్యక్షులు బొండ సింహాచలం, ఆర్ టిఐ అధ్యక్షులు సరమండ నాగరాజు, పసుపులేటి యోసేపు విద్యార్థి విభాగం అధ్యక్షులు, మువ్వల పాపారావు వాలంటరీ విభాగం అధ్యక్షులు,వెలుసూరి సింహాచలం కార్మిక విభాగం అధ్యక్షులు,వంతల రామారావు, సంస్కృతిక విభాగం, రావుల నూకరాజు దివ్యాంగుల విభాగము, కిలో చంటిబాబు ప్రచార విభాగం, లోచల చిట్టి నాయుడు టీచర్ల విభాగ అధ్యక్షులు, కుర్ర రత్న అంగన్వాడి విభాగ అధ్యక్షులు, జడుమూరి బాబురావు, యూత్ విభజన అధ్యక్షులు వనము పాపిడి రాజు(పండు )పసుపులేటి వీరన్న పడాల్ సోషల్ మీడియా అధ్యక్షులు,కావడం ఈశ్వరరావు, హాస్పిటల్ డెవలప్మెంట్ నెంబర్, సీనియర్ నాయకులు కార్యకర్తలు.. మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారుతదితరులు పాల్గొన్నారు

# మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం.





- తోటపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు వలన సుమారుగా 200 కుటుంబాలకు జీవనోపాధి.
- మత్స్యకారులకు అతి తక్కువ ఫీజుతో రిజర్వాయర్ లైసెన్స్.
- చేప పిల్లలను విడుదల చేసిన ప్రభుత్వ విప్.. తోయక జగదీశ్వరి.

**గుమ్మలక్ష్మీపురం, గరుగుబిల్లి,నవంబర్ 05 పెన్ పవర్.** కురుపాం నియోజకవర్గం,గరుగుబిల్లి మండలంలో తోటపల్లి ప్రాజెక్టు జిల్లా మత్స్యశాఖ అధికారి టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నాడు భద్రగిరి (దుమ్మంగి) మత్స్య క్షేత్రం నుండి తోటపల్లి రిజర్వాయర్ లో పది లక్షల చేప పిల్లలను ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి చేతుల మీదుగా విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన మత్య శాఖను,మత్స్యకారుల సంక్షేమాన్ని చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు.మత్స్యకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తోటపల్లి లైసెన్సింగ్ రిజర్వాయర్ నందు ఫింగర్ లింగ్ సైజ్ చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని తోటపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు వలన ప్రభావితమైన సుమారు 200 కుటుంబాలకు జీవనోపాధి కలుగును.తోటపల్లి రిజర్వాయర్ ను లీజుకు ఇవ్వకుండా లైసెన్సింగ్ వ్యవస్థలోకి తీసుకురావడం వలన మత్స్యకారులకు అతి తక్కువ లైసెన్స్ ఫీజుతో రిజర్వాయర్ నందు చేపలు పట్టుకునే హక్కును కల్పించబడును. తద్వారా వారి జీవన ఉపాధిని మెరుగుపరుచుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారాయణ స్వామి,రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదన్ రావు,రాష్ట్ర నాటక అకాడమీ బోర్డు డైరెక్టర్ అంబటి రాంబాబు,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మరడన తవిటి నాయుడు,ఎంపీపీ ఉరిటి రామారావు,మఠ్రాపు పురుషోత్తమ నాయుడు,ఎం సింహాచలం,ఎం.బి.విజయ అంకుశం,పూర్ణచంద్రరావు,జనసేన మండల కన్వీనర్ బోను శివ,ఐటిడిఏ ఏపీవో పి మురళీధర్,మత్స్య శాఖ అభివృద్ధి అధికారులు చాందిని,శ్రీదేవి,గ్రామ మత్స్య సహాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# సీ.ఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి



ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం గణబాబు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 5 :** పేదలకు, ముఖ్యంగా వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయ నిధి నిజమైన పెన్నిధిగా నిలుస్తోందని ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని 57, 58, 59, 63 వార్డులలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను ఆయన బుధవారం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల కష్టాలను అర్థం చేసుకుని వైద్యం, అత్యవసర పరిస్థితుల్లో సహాయం అందించేలా సీఎం రిలీఫ్ ఫండ్ ను సమర్థవంతంగా ఉపయోగిస్తున్నారు. రాజకీయ పార్టీలు, వర్గాలు లేకుండా కేవలం అర్హత ఆధారంగా మాత్రమే ఈ నిధులు మంజూరు అవుతున్నాయని తెలిపారు. వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఈ నిధి నిజమైన ఆదరాబాలమని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులైన 57వ వార్డ్ పట్నాల గోవిందు రూ.71వేల 664, గీసాల అప్పలరాజు రూ.55వేల180, పిళ్ళి చాతుర్య రూ.20వేలు, 58వ వార్డ్ బొల్లప్రగడ త్రినాధ రావు రూ. లక్ష 57వేలు,978, రామస్వామి ఉమాపతి రూ.74వేల, 605, దంద్రు రమేష్ రూ.52వేలు, 660, 59వ వార్డ్ డోక్లా ధనుశ్రీ కేరాఫ్ రామలక్ష్మి రూ.30వేలు, 63వ వార్డ్ సురకత్తుల జ్యోతి రూ.25వేలు, మొత్తం లబ్ధిదారులకు సుమారు రూ.4 లక్షల 87వేలుపైగా నిధులు విడుదలయ్యాయి. ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు చెక్కులు స్వీకరించిన లబ్ధిదారులు మాట్లాడుతూ వైద్య చికిత్స కోసం మేము ఎదుర్కొన్న ఇబ్బందులను సీఎం సహాయ నిధి ద్వారా అధిగమించగలిగాము. ఈ నిధులు మాకు చేరేందుకు కృషి చేసిన గణబాబుకి ప్రత్యేక ధన్యవాదాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ అంగ దుర్గా ప్రశాంతి, 63వ వార్డు కార్పొరేటర్ గల్లా చిన్న, శిరం ఉమా మహేశ్వరి, రామ్మోహన్ నాయుడు, పోతబత్తుల శ్రీను, 57వ వార్డు అధ్యక్షుడు పెంటకోట అజయ్, కార్పొరేటర్ మురు వాణి, అలాగే టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రభుత్వం ప్రజలతో నేరుగా కలిసే ప్రయత్నంగా, ముఖ్యంగా ఆరోగ్యరంగంలో ప్రభుత్వ బాధ్యతను ప్రతిబింబించే ఉదాహరణగా నిలిచింది. ప్రభుత్వ విప్గా గణబాబు ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరిస్తున్నారని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడ్డారు.దసీఎం సహాయ నిధి కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా ప్రభుత్వ పౌర హితభావనకు ప్రతీకగా నిలుస్తోందని కూడా వారు పేర్కొన్నారు.



# సింహాచలంలో అంగరంగ వైభవంగా 'పుణ్య జల హారతులు







## ఉత్సవమూర్తుల పల్లకీ ఊరేగింపు భక్తి ఉత్సవంలా

## కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

**సింహాచలం, పెన్ పవర్, నవంబర్ 5 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి అనుగ్రహాశీస్సులతో, పవిత్ర కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని సింహాచలం కొండ దిగువన గల పవిత్ర వరాహ పుష్కరిణిలో అంగరంగ వైభవంగా "పుణ్య జల హారతులు" బుధవారం సాయంత్రం నిర్వహించబడ్డాయి. దేవస్థానం ఆధ్వర్యంలో జరిగిన ఈ విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమం సింహాచలం పరిసరాలను భక్తిరసపూరితంగా మార్చింది. ఆలయ ప్రాంగణం, పుష్కరిణి తీరాలు, మండపాలు అంగరంగ వైభవంగా ఉన్నాయి.

**వేదమంత్ర ఘోషల నడుమ ప్రారంభం..**

ఈ పవిత్ర కార్యక్రమం ఆలయ స్థానాచార్యులు డా. టి.పి.రాజగోపాల్ ఆధ్వర్యంలో, ప్రధాన అర్చకులు శ్రీనివాస ఆచార్యులు, సీతారామాచార్యులు మరియు వేదపండితుల సమక్షంలో వేదోచ్ఛారణల నడుమ ఆరంభమైంది. పాంచరాత్రాగమ శాస్త్ర విధానానుసారం విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం వంటి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.

**ఉత్సవమూర్తుల పల్లకీ ఊరేగింపు భక్తి ఉత్సవంలా..**

కార్యనిర్వహణాధికారిణి ఎన్. సుజాత పర్యవేక్షణలో, దేవస్థానం అధికారులు కె. తిరుమలేశ్వరరావు, వాడ్రేవు రమణమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణ, ఎలక్ట్రికల్ ఏఈ తాతాజీ, మరియు ఇతర అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని నడిపారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామి ఉభయ దేవేరులతో కలిసి పల్లకీపై నాదస్వర వేదమంత్రాలతో, కోలాటాల నడుమ పుష్కరిణి వద్దకు ఊరేగింపుగా రప్పించబడ్డారు.

ఆలయ వీధుల్లో "జై నృసింహ నారాయణా" నినాదాలు మార్మోగగా, నాదస్వర మేళాలు, వేదఘోషలు, కోలాటాల ప్రదర్శనలు భక్తులను పరవశులను చేశాయి.

**పుష్కరిణి తీరాన పుణ్య జల హారతులు..**

పుష్కరిణి తీరాన ఏర్పాటు చేసిన సింహాసనంపై స్వామివారిని ప్రతిష్ఠాపించి, వేదపండితులు మంత్రోచ్చారణలతో పూజలు నిర్వహించారు.

తదనంతరం మంత్రపుష్పం, మంగళాశాసనాలు, దీపహారతులు అర్పించగా, పుష్కరిణి తీరమంతా దీపాల కాంతులతో ప్రకాశించింది. వేలాది మంది భక్తులు స్వామివారి నామస్మరణతో దీపాలను వెలిగించి పుష్కరిణి ప్రదక్షిణలు చేశారు. భక్తి ఉత్సాహం నిండిన ఆ దృశ్యం చూడచక్కగా నిలిచింది.

**భక్తుల సందడి, క్రమబద్ధమైన నిర్వహణ..**

భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు గోపాలపట్నం సీఐ సన్యాసి నాయుడు, ఎస్ఐ అప్పలనాయుడు ఆధ్వర్యంలో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టబడ్డాయి. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం నీరు, ప్రసాదం, దీపాల పంపిణీ వంటి ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించింది. కార్యక్రమం అనంతరం భక్తులకు స్వామివారి ప్రసాదాలు అందజేయబడ్డాయి.

కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు విశేషంగా పాల్గొనడం హర్షణీయమని, స్వామివారి దివ్యకృప ఎల్లప్పుడూ ప్రజలపై ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అని కార్యనిర్వహణాధికారిణి శ్రీమతి ఎన్. సుజాత గారు తెలిపారు. అలాగే భక్తుల భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ పుణ్య కార్యక్రమం స్వామివారి ఆరాధనలో మరొక చారిత్రాత్మక ఘట్టమని ఆమె పేర్కొన్నారు.



# సంక్షేమ పథకాల పై ప్రజల్లో విస్తృత ప్రచారంతో అవగాహన కల్పించాలి.

◆ ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య



**ఏలూరు నవంబర్ 5 పెన్ పవర్** :ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని పాత్రికేయులకు ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య పిలుపు నిచ్చారు.పీఐబీ విజయవాడ ఆధ్వర్యంలో ఏలూరులో పాత్రికేయులకు వార్తాలాప్ కార్యక్రమంలో కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల జీవన పురోగతిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పాత్రికేయులకు పిలుపునిచ్చారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖకు చెందిన పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) – విజయవాడ ఆధ్వర్యంలో ఏలూరులో నిర్వహించిన వార్తాలాప్ కార్యశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న పాత్రికేయుల్ని ఉద్దేశించి ప్రసంగి స్తూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాల పై ప్రజల్లో విస్తృత ప్రచారంతో అవగాహన కల్పించాలని, అప్పుడే ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకొని పురోగతిని సాధించగలుగుతారని అన్నారు. ఇది వికసిత భారత్ లక్ష్యానికి తోడ్పడుతుందని, ఇందుకోసం పాత్రికేయులు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ప్రాచుర్యం కోసం పీఐబీ మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. భారత ప్రభుత్వం, మీడియా సంస్థలకు మధ్య పీఐబీ నమ్మకమైన వారధిగా నిలుస్తుందని పీఐబీ–విజయవాడ డైరెక్టర్ జీ.సురేష్ కుమార్ అన్నారు. మీడియా సంస్థలు సంచలనాత్మక వార్తలను అందజేయడమే కాకుండా ప్రజోపయోగ, అవగాహనాత్మక కథనాలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. విశ్వసనీయమైన, వాస్తవాధారిత వార్తల్ని ప్రజలకు చేరువ చేసేందుకు పాత్రికేయులంతా కృషి చేయాలన్నారు. మీడియా ద్వారా పాత్రికేయులు ప్రజా సమస్యల్ని ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకొచ్చి, వాటి పరిష్కారానికి ప్రయత్నించాలన్నారు.మీడియా రంగంలో చోటు చేసుకున్న ఆధునిక సమకాలీన మార్పులు, ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఫేక్ న్యూస్ కు సంబంధించిన పరిష్కార మార్గాలపై పాత్రికేయులకు రాష్ట్ర సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖలో డిప్యూటేషన్ లో ఉన్న నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం ప్రొఫెసర్ శ్రీమతి అనిత అవగాహన కల్పించారు. ప్రస్తుత సామాజిక మాధ్యమ ప్రపంచంలో మీడియా పాత్ర రోజురోజుకు అనేక మార్పులకు లోనవుతుందన్నారు. విస్తృతంగా ప్రజలకు చేరుతున్న సమాచారంలో వాస్తవాలు నిర్ధరించుకోవడం కష్టంగా మారిందన్నారు. ఈ సమయంలో పాత్రికేయులే విశ్వసనీయమన సమాచారాన్ని అందించే బాధ్యతల్ని చేపట్టాలని, ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించాలని కోరారు.నామమాత్రపు ప్రీమియంతోనే దేశ పౌరులకు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రకాల జీవిత బీమాలు, ప్రజల జీవన ప్రమాణాల్ని పెంపొందించేందుకు అందిస్తున్న రుణ పథకాల గురించి యూనియన్ బ్యాంక్ జిల్లా లీడ్ మేనేజర్ డి. నీలాద్రి, పాత్రికేయులకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం ముద్ర యోజన, పీఎంఈజీపీ వంటి పథకాలపై అవగాహన, ప్రయోజనాలు, వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలి అనే అంశాలను వివరించారు. ఈ సమాచారాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు.రాష్ట్రంలోనే అత్యధిక ఉద్యానవన పంటల సాగులో, పామాయిల్, కోకో, కొబ్బరి దిగుబడిలో ఏలూరు జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని,జిల్లా ఉద్యాన శాఖ అధికారి సజా నాయక్ తెలిపారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలు, ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు, వాటి సాగుతో రైతులకు కలిగే ప్రయోజనాలు, లాభాల్ని పాత్రికేయులే రైతులకు చేరవేయాలన్నారు.ప్రజల ఆరోగ్య రికార్డుల్ని డిజిటల్ పద్ధతిలో భద్రపరిచి, అత్యవసర సమయాల్లో సులువుగా,కచ్చితమైన వైద్య సహాయం అందించేందుకు ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (యెబిహెచ్ ఏ) గురించి డాక్టర్ భార్గవి, చీఫ్ అసిస్టెంట్ సర్జన్(సిఏఎస్) వివరించారు. ఇందులో నమోదు చేసుకునే ప్రక్రియ, ప్రయోజనాల గురించి, గర్భిణీ స్త్రీలకు, గిరిజన ప్రాంతాల్లోని మహిళలకు వైద్య సదుపాయాల పరంగా అందజేస్తున్న సౌకర్యాలు, సదుపాయాల గురించి వివరించారు.మహిళల భద్రత, సంరక్షణ కొరకు ప్రభుత్వం తీసుకొచ్చిన విధి విధానాలు, వీటిని అనుసరించి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో నెలకొల్పాల్సిన వ్యవస్థలు గురించి పాత్రికేయులకు ఐసీడీసీ నోడల్ ఆఫీసర్ (ఉమెన్ అండ్ చైల్డ్) తులసి తెలియజేశారు. జిల్లాలో వర్కింగ్ వుమెన్స్ కోసం నిర్వహిస్తున్న వసతి గృహాలు, బాలబాలికల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టల్ల గురించి ప్రజలకు తెలియజేయాలని, తద్వారా అవసరమైన వారికి ఉపయోగపడేలా పాత్రికేయులు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సీబీసీ సహాయ సంచాలకులు ఆర్, రమేష్ చంద్ర, పీఐబీ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

◆ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ






**వై రామవరం, పెన్ పవర్,నవంబర్ 5:** ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ అన్నారు.

సీఐటీయూ నాల్గవ మండల మహాసభ చవిటి దిబ్బల పంచాయతీ తోటకూరపాలెంలో బేబీ రాణి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకురాలు కే బుల్లెమ్మ జెండాను ఆవిష్కరించారు. మండల మహాసభ నిర్వహించిన నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. మండల కన్వీనర్ గా కే శాంతి రాజు, కో కన్వీనర్ గా బేబీ రాణి, మరో 25 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన మహాసభలో సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడంలో విఫలమయ్యా యని ఆరోపించారు. స్కీమ్ వర్కర్లు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదు అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని న్యాయస్థానాలు చెబుతున్న వాటిని అమలు చేయకుండా పని గంటలు పెంచుతూ కార్మికుల చేత వెట్టి చాకిరీ చేయించుకుని శ్రమను దోచుకుని బడా పెట్టుబడిదారులకు ధారా దత్తం చేస్తున్నాయని ఆరోపించారు. మరో ప్రక్క నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు. కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు అయ్యేవరకు పోరాటం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వీరలక్ష్మి, వరుణ్, రామలక్ష్మి,పండమ్మ,కన్నయ్యమ్మ, అంగన్వాడి, ఆశ వర్కర్స్,వెలుగు యానిమేటర్స్, మధ్యాహ్నం భోజనం కార్మికులు,స్కూలు శానిటేషన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షిణలో ప్రసాద వితరణ చేసిన పాలచర్ల నాగేంద్ర చౌదరి



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 5:** అన్నవరం సత్యదేవుని గిరి ప్రదక్షిణలో భక్తులకు జగ్గంపేటకు చెందిన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి మజ్జిగ, పులిహోర, బిస్కెట్స్, రవ్వ కేసరి, కూల్ డ్రింక్స్, వాటర్ ప్యాకెట్ వంటి తినుబండారాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ సత్యదేవుడు కృపాకటాక్షాలతో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని, ఎవరికి ఎటువంటి రుగ్మతలు లేకుండా ఆ భగవంతుడు ఆశీస్సులు కరుణాకటాక్షాలు లభించాలన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో ప్రతి సంవత్సరం గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులకు ప్రసాదాలు, మంచినీళ్లు, కూల్ డ్రింక్స్, మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామన్నారు.

## జంబూపట్నం అగ్ని ప్రమాద బాధితులకు కంబాల చేయూత..



◆ పదివేలు రూపాయలు ఆర్థిక సహాయం..

**కోరుకొండ,పెన్ పవర్,నవంబర్ 5:** కోరుకొండ మండలం జంబూపట్నం గ్రామంలో బుధవారం జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేయూత అందించారు. గ్రామానికి చెందిన కొడిప్రోలు శ్రీనివాసరావు, శ్రీమతి మంగ ఇంటి వద్ద చిన్న హోటల్ పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. ప్రమాదవశాస్తు గ్యాస్ సిలిండర్ పేలి పెంకుటిల్లు ధ్వంసం అవి, ఇంట్లో సామాన్లు కాలిపోయాయి. ఈ విషయాన్ని స్థానిక నాయకులు కంబాల శ్రీనివాసరావుకి తెలపగా, ఆయన అందుబాటులో లేనప్పటికీ తక్షణమే స్పందించి వారికి నిత్యవసర వస్తువులు, సామాన్లు కొనుగోలు కోసం పదివేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. అ నగదును రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, నాగ రమేష్, ప్రగాఢ ప్రభ, స్థానిక నాయకులు బాధితులు వద్దకు వెళ్లి నగదును అందజేసి, వారిని పరామర్శించి, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.

## ఏలూరులో ఏ.పి. వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

◆ బదిరుల పాఠశాలకు మిల్లు బాబు రూ. 50వేలు విరాళం



**ఏలూరు నవంబర్ 5 పెన్ పవర్ :** ఏ.పి. వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 19వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు బుధవారం ఏలూరు స్థానిక దొండపాడు బదిరుల పాఠశాల నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దెందులూరు నియోజకవర్గ సీనియర్ టిడిపి నాయకులు మిల్లు బాబు,బదిరుల పాఠశాల సహాయార్థం రూ. 50వేలు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ఆహ్వానితులు మాట్లాడుతూ యూనియన్ కు వార్షికోత్సవ శుభాకాంక్షలు,తెలియజేశారు.

## గోగుంట గ్రామంలో సూపర్ శానిటేషన్ కార్యక్రమం



**ఏలూరు నవంబర్ 5 పెన్ పవర్ :** ఇటీవల వచ్చిన మొందా దాతుఫాన్ వల్ల దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం గోగుంట గ్రామంలో పారిశుధ్యం క్షీణించకుండా గ్రామంలో సూపర్ శానిటేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి కోటా పార్వతి తెలిపారు. గ్రామంలోని అన్ని వార్డులలో డ్రైన్ లను పరిశుభ్రపరచి, కాలువల్లో సిల్ట్, రోడ్లపై చెత్తాచెదారాలను తొలగించి యార్డ్ కు తరలించినట్లు తెలిపారు. అనంతరం దోమలు, అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా రసాయనాలు వెదజల్లినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# తుఫాను బాధితులు అందరికీ నిత్యావసర సరుకులు పంపిణీ



**తాడేపల్లిగూడెం,పెన్ పవర్,నవంబర్ 05.** మీనవల్లూరు గ్రామంలో తుఫాను బాధితులకు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు బాధితులు అందరికీ ఏ ఒక్కరిని వదిలిపెట్టకుండా న్యాయం చేసామని పెంటపాడు మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు పుల్లా బాబి అన్నారు. పెంటపాడు మండలం మీనవల్లూరు గ్రామంలో తుఫాను బాధితులు 135 మందికి నిత్యవసర వస్తువులను బుధవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాబి మాట్లాడుతూ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తుఫాను బాధితుల కు న్యాయం చేసేందుకు జిల్లా కలెక్టర్ తదితర ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. చేనేత కార్మికులకు గృహాలను కూడా మంజూరు చేస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సమస్య లను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి మధులత, ఇమ్మంది శ్రీను, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి కమలేష్ జైన్ ఆధ్వర్యంలో ఇంటింటా స్వదేశీ నినాదం





**రాజమహేంద్రవరం,నవంబర్ 5 పెన్ పవర్** బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు. బిజెపి 5 వ మండల అధ్యక్షులు కమలేష్ జైన్ ఆధ్వర్యంలో ఓకల్ ఫర్ లోకల్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా స్వదేశీ నినాదంతో ఇంటింటికి వెళ్లి స్వదేశీ వస్తువులు వినియోగాన్ని ప్రోత్స హించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జిగా పరిమి రాధా కొఇంచార్జ్ గా వీరా వీరాంజనేయులు వ్యవహ రించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బూర రామచంద్ర రావు ,కురగంటి సతీష్ ,లలిత్ జెన్ ,పిల్లాడి రుద్రయ్య, కే లక్ష్మి, రుక్కు ,పి పవన్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి రోజు భారీ సంఖ్యలో అన్న సమారాధనకు పోటెత్తిన భక్తులు..



**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 5:** కోరిన కోరికలు తీర్చే కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తలపెట్టిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది కార్తీక మాసం నెల రోజులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

## బిజెపి కమలేష్ జైన్ ఆధ్వర్యంలో ఇంటింటా స్వదేశీ నినాదం





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 5 :**బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు. బిజెపి 5 వ మండల అధ్యక్షులు కమలేష్ జైన్ ఆధ్వర్యంలో ఓకల్ ఫర్ లోకల్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా స్వదేశీ నినాదంతో ఇంటింటికి వెళ్లి స్వదేశీ వస్తువులు వినియోగాన్ని ప్రోత్స హించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జిగా పరిమి రాధా కొఇంచార్జ్ గా వీరా వీరాంజనేయులు వ్యవహ రించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బూర రామచంద్ర రావు ,కురగంటి సతీష్ ,లలిత్ జైన్ ,పిల్లాడి రుద్రయ్య, కే లక్ష్మి, రుక్కు ,పి పవన్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

### తిరుమల విద్యాసంస్థ వసతి గృహంలో విద్యార్థి ఆత్మహత్య

* రాజానగరం పోలీసులు కేసు నమోదు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్,నవంబర్ 5 :** రాజమహేంద్రవరం రూరల్ మండలం వెంకట నగరం గ్రామంలో ఉన్న తిరుమల విద్యాసంస్థల్లోని వసతి గృహంలోని జూనియర్ ఇంటర్ చదివే విద్యార్థి మంగళవారం రాత్రి ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. అన్నవరం మండలం చెందుర్తి గ్రామానికి చెందిన సత్యదేవకుమార్ (16) తిరుమల జూనియర్ కాలేజీలో జూనియర్ ఇంటర్ చదువుతూ, వసతి గృహంలో ఉంటున్నాడు. వసతి గృహంలో ఉండడానికి ఇష్టం లేకపోవడం, చదువుపై ఒత్తిడి తీవ్రంగా ఉండడంతో ఐదు రోజుల క్రితం సొంత ఇంటికి వెళ్లినట్లుగా తెలుస్తోంది. విద్యార్థి తండ్రి ప్రసాదు సముదాయించి మంగళవారం ఉదయం విద్యాసంస్థలో మళ్లీ దిగబెట్టి వెళ్లిపోయారు. వసతి గృహంలో ఉండడానికి ఇష్టపడని ఆ విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్యకు చేసుకున్నాడని తెలుస్తోంది. ఈ సంఘటన ను గోప్యంగా ఉంచిన సంస్థ యాజమాన్యం నగరంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రి కి తరలించగా , మృతి చెందాడని వైద్యులు తెలపడంతో ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. ఆలస్యంగా సమాచారం అందుకున్న విద్యార్థి తండ్రి నగరానికి వచ్చి రాజానగరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని
సి ఐ ప్రసన్న వీరయ్య గౌడ్ తెలిపారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని తండ్రికి అప్పగించినట్లు ఆయన తెలిపారు

### పశ్చిమ గోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఎంపికలలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ తాడేపల్లిగూడెం విద్యార్థులు ఎంపీక.




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 05.** పశ్చిమ గోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఎంపికలలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ తాడేపల్లిగూడెం విద్యార్థులు పలువురు ఎంపికైనట్లు ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమా శ్రీనివాస్ ప్రకటించడానికి సంతోషిస్తున్నాము అని అన్నారు. ఈ ఎంపికలు నవంబర్ 4, 2025న దేవరపల్లిలోని జెడ్. పి. హైస్కూల్ నందు జరిగాయి.
ఎంపికైన విద్యార్థులు జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నారు మరియు తదుపరి పోటీ దశలకు సిద్ధమవుతారు. ఎంపికైన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం మరియు సిబ్బంది వారి భవిష్యత్తు ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్, తాడేపల్లిగూడెం నుండి ఎంపికైన విద్యార్థులు %ఖతీ%–14 బాలికలు శ్రీ విద్య %ఎ×××
ఖతీ%–14 బాలురు శివ రంగ రాజు %ఎ××
%అబిద్ రిజ్వీ – %×శ%ఎ భీమేష్ %ఎ××
ఖతీ%–17బాలికలు సహస్ర వర్మ –%×శ% 1వ స్టాండ్బై
%ఖతీ%–17 బాలురు జస్వంత్–%శ డ%హర్షిత్ –%శ
%ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమా శ్రీనివాస్ తెలిపారు.

# జిల్లాలోని తాడేపల్లిగూడెం జిల్లా పరిషత్ హైస్కూలను ప్రథమ స్థానంలో నిలుపుతామని స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బోలిశెట్టి శ్రీనివాస్.





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,నవంబర్ 05.** జిల్లాలోని తాడేపల్లిగూడెం జిల్లా పరిషత్ హైస్కూలను ప్రథమ స్థానంలో నిలుపుతామని స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బోలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం దాతల సహకారంతో తయారవుతున్న స్విమ్మింగ్ పూల్, జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్, గణేష్ నగర్ లో నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. స్కూలు పరిస్థితి ఇంతకుముందు ఎలా ఉంది ఇప్పుడు ఎలా ఉంది పరిశీలించాలని అన్నారు. ఏ ప్రైవేట్ స్కూల్లో లేని సౌకర్యాలు ఏపీలో తాడేపల్లిగూడెం జిల్లా పరిషత్తుకు ఉండేలా చేస్తున్నామన్నారు. ప్రజలు, దాతల సహకారంతో ఈ కార్యక్రమాలు చేపట్టామన్నారు .ఇక్కడ చదువుకున్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండేలా చేస్తున్నామన్నారు. ఫిజికల్ ఫిట్నెస్ కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామన్నారు. కబాడీ, కోకో, వాలీబాల్, లాంగ్ జంప్, బాక్స్ క్రికెట్, వాకింగ్ ట్రాక్ ,షటిల్ కోర్ట్, మొదలగు ఆటల క్రీడా మైదానాలు ఈ గ్రౌండ్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు అదేవిధంగా కళాకారులకు పుట్టినిల్లు అయిన తాడేపల్లిగూడెంలో కళాకారులకు సంబంధించి కరాకేంద్రం నిర్మిస్తున్నామని తెలిపారు ,రాబోయే సంక్రాంతి కల్లా ఈ గ్రౌండ్ ప్రారంభోత్సవం చేస్తామన్నారు .ఆయన వెంట పాలూరి వెంకటేశ్వరరావు, వర్తనపల్లి కాశి, ఎన్ వి సత్యనారాయణ, కూచిపూడి అనిల్ కుమార్, దువ్వ శ్రీను, చాపల రమేష్, మద్దాల మణికుమార్, నేలపాల దినేష్,పైపోయిన చిన్న వెంకటరామయ్య, కాంట్రాక్టర్ శివ తదితరులు ఉన్నారు

### శంకరమఠం లో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు.





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 05.** స్థానిక శంకరమఠంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర స్వామి శ్రీ సర్వ మంగళ అమ్మవారి యొక్క దేవస్థానం నందు కార్తిక పౌర్ణమి సందర్భంగా శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య స్వామి వారికి విశేష అర్చనలు జరిగాయి. స్వామివారికి పంచకారక జరిగాయి. అమ్మవారికి విశేష కుంకుమార్చనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

### ప్రతి ఇంట స్వదేశీ ఇంటింటా స్వదేశీ కార్యక్రమం.




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,నవంబర్ 05.** ఆత్మనిర్ధన్ భారత్ లో భాగంగా ప్రతి ఇంట స్వదేశీ ఇంటింటా స్వదేశీ కార్యక్రమం తాడేపల్లిగూడెం రూరల్ మండలం జగ్గన్నపేట గ్రామంలో డోర్ స్టిక్కర్స్ అంటించి,పాంప్లెట్లు పంచి పెడుతూ గ్రామస్తులకు స్వదేశీ వస్తువులను కొనడంలో అవగాహన కల్పిస్తూ ఇంటింటా ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ దత్తు ప్రసాద్, జిల్లా ఆత్మ నిర్భర్ భా రత్ కో 'కన్వీనర్ రామగాని సత్యనారాయణ, మండల ఇన్చార్జి నరిశే సోమేశ్వరరావు, మండల అధ్యక్షులు కాశీ విశ్వేశ్వరరావు, పూర్వ అధ్యక్షులు పచ్చ రామకృష్ణ,జనరల్ సెక్రటరీలు నల్లూరి శ్రీనివాస్, కొల్లి రాజశేఖర్, మండల ఆత్మనిర్భర్ భారత్ కన్వీనర్ కొడవటి అప్పారావు, కో 'కన్వీనర్లు నూనె రాధా, చిక్కాల పోసేశ్వరరావు, బుర్ర పృద్వి, దు సం పూడి శ్రీనివాస్,పసుపులేటి శ్రీనివాస్, చింతల కొండయ్య చింతల కొండయ్య కృష్ణారావు, కృష్ణారావు, బాజీ, బిజెపి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శివమ్ అంటు మార్మోగిన శివాలయాలు.





**తాడేపల్లిగూడెం పెన్ పవర్, నవంబర్ 05.** తాడేపల్లిగూడెం పట్టణంలో ఉన్న అన్ని శివాలయంలో భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు. కార్తీక మాసంలో అతిముఖ్యమైన రోజు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం 2 గం నుండి ఏలూరు కాలువ వద్ద అధిక సంఖ్యలో భక్తులు స్తానం ఆడి కాలువల్లో దీపాలు వదిలారు. పక్కన ఉన్న పెద్ద శివాలయంలో స్వామి వారికి ప్రత్యేక గా నది జలాలు, వివిధ రకాల పండ్ల రసాలు తో వేద పండితులచే అభిషేకం నిర్వహించారు.భక్తులు ఈ అభిషేకలను పాల్గొన్ని స్వామి వారి ని దర్శనం చేసుకొన్ని స్వామివారి ప్రసాదాలు స్వీకరించారు

## ఆత్మ కమిటీ డైరెక్టర్లుగా వైభోగుల కొండబాబు, మురళి రాజు





**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 5:** వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (ఆత్మ) కమిటీ డైరెక్టర్లుగా జగ్గంపేటకు చెందిన వైభోగుల కొండబాబు యాదవ్ ను, జగ్గంపేట మండలం గొల్లలగుంట గ్రామానికి చెందిన తిరుమలరాజు మురళి రాజును ప్రభుత్వం నియమించింది. ఈ నెల 7వ తేదీన జగ్గంపేట కాపు కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకారం నిర్వహిస్తున్నారు. యువ నేతలకు ఆత్మ కమిటీలో చోటు లభించడంతో పలువురు వారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గా నికి సంబంధించిన ఆత్మ కమిటీ డైరెక్టర్లుగా నియమించిన ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్య ప్రభ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లను పలువురు అభినందిస్తున్నారు.

# వివోఏ నాగలక్ష్మిపై రాజకీయ వేధింపులు తక్షణమే ఆపాలి - సీఐటీయూ డిమాండ్




**గంగవరం, పెన్ పవర్ నవంబర్ 5:**గంగవరం మండలం పిడతమామిడి గ్రామానికి చెందిన వివోఏ గడ్డం నాగలక్ష్మిపై జరుగుతున్న రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులను తక్షణమే నిలిపివేయాలని సీఐటీయూ అనుబంధ వివోఏల యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు మట్ల వాణిశ్రీ మాట్లాడుతూ, నాగలక్ష్మి 2018 ఆగస్టు 5న వివోఏగా విధుల్లో చేరి గత ఏడు సంవత్సరాలుగా కర్తవ్యనిష్ఠతో పనిచేస్తున్నారని తెలిపారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా కూటమి నాయకులు సింగిరెడ్డి ప్రసాద్, రెడ్డి వేణు లు తప్పుడు ఆరోపణలు చేస్తూ ఆమెపై రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. లోన్ల మంజూరులో వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఒత్తిడి తీసుకువచ్చి, ఆమె నిరాకరించడంతో తప్పుడు ఫిర్యాదులు చేసి తొలగించాలంటూ ఎంపీడీవో కార్యాలయానికి పిటిషన్లు సమర్పించినట్లు ఆరోపించారు. నిజమైన డ్వాక్రా గ్రూపు సభ్యులు కాకుండా రాజకీయ నాయకుల ఫిర్యాదులను ఎంపీడీవో స్వీకరించడం సరైన పద్ధతి కాదని ఆమె ప్రశ్నించారు. పిడతమామిడి గ్రామంలో సబ్సిడీ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేసి, నాగలక్ష్మిపై దుష్ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వాణిశ్రీ డిమాండ్ చేశారు. లేని పక్షంలో మండలవ్యాప్తంగా ఉన్న వివోఏలు ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించేలా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. వివోఏలపై రాజకీయ వేధింపులు ఆపి, అక్రమ తొలగింపులను నిలిపివేయాలని, సింగిరెడ్డి ప్రసాద్, రెడ్డి వేణు లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వివోఏల యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ కోరింది. ఈ సమావేశంలో గంగవరం మండల వివోఏల మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన వ్యక్తికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్05:**తాడేపల్లిగూడెం రూరల్ మండలం అమృతపురం గ్రామానికి చెందిన శ్రీ రుద్ర యేసు తాడేపల్లిగూడెం నిట్ కాలేజ్ బై పాస్ రోడ్ వద్ద ప్రమాదానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న వెనువెంటనే తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్స్ తో మాట్లాడి సకాలంలో వైద్యం చేయించడమే కాకుండా తన సొంత డబ్బులు నుండి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్.

# లోకేష్ బాబు ను కలిసిన పెదపూడి శ్రీ నివాసరావు



**అంబాజీపేట, పెన్ పవర్, నవంబర్ 5:**పి గన్నవరం నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రాష్ట్ర ఎస్సి సెల్ కార్యనిర్వాహన కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు గుంటూరు. మంగళగిరి జాతీయ తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య శాఖ మానవ వనరులు ఐటి ఎలక్ట్రానిక్స్ రియల్ టైం గవర్నెన్స్ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు ను మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ కార్యనిర్వాహన కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు. నారా లోకేష్ బాబు తో మాట్లాడుతు గత ముప్పై మూడు ఏళ్ళు గా తెలుగుదేశం పార్టీ గెలుపే లక్యంగా నిత్యం శ్రమిస్తున్న నాకు రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పోస్ట్ ఇప్పించవలసిందిగా కోరడం జరిగింది సానుకూలంగా స్పందించిన లోకేష్ బాబు పార్టీ కోసం శ్రమించిన సీనియర్లకు కచ్చితంగా నామినిటట్ పదవులు ఇస్తామని హామీ ఇచ్చిన విద్య శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు కు శ్రీ నివాసరావు ధన్యవాదములు తెలిపారు.

# కొమ్ముగూడెం లో జాతీయ సేవా పథకం ఎన్.ఎన్.ఎస్ వారి స్వచ్ఛ భారత్.






**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,నవంబర్ 05.**తాడేపల్లిగూడెం మండలంలోని కొమ్ముగూడెం గ్రామంలో జాతీయ సేవా పథకం ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక యేడురోజుల శిబిరం మూడవ రోజు కార్యక్రమం "స్వచ్ఛ భారత్" లక్ష్యంతో విజయవంతంగా నిర్వహించబడింది.

ఈ రోజు కార్యక్రమంలో వాలంటీర్లు కొమ్ముగూడెం గ్రామంలోని ఆంగన్‌వాడీ కేంద్రం వద్ద శుభ్రత కార్యక్రమం చేపట్టి, కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. అనంతరం గ్రామం లోని రెండు ఆంగన్‌వాడీ కేంద్రాలకు ఆకర్షణీయమైన రంగులు వేసి, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై చిత్తరువులు చిత్రించారు. ఆంగన్‌వాడీ టీచర్లు మరియు గ్రామ పెద్దలు ఈ ప్రయత్నాన్ని ప్రశంసిస్తూ, జాతీయ సేవా పథకం విద్యార్థుల సేవా భావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి సల్మాన్ బాషా మాట్లాడుతూ, "మన సమాజం స్వచ్ఛంగా, ఆరోగ్యంగా ఉండడం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు మరియు ఆంగన్‌వాడీ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన శశి కళాశాల యాజమన్యాన్ని గ్రామ ప్రజలు అభినందించారు.

# దశలవారీగా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కి కృషి

రేడియోలజిస్ట్ నియామకం, త్వరలో క్రిటికల్ బ్లాక్ ప్రారంభిస్తాం

ప్రభుత్వ ఆసుపత్రి సందర్శనలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 5** ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలను పరిష్కరిస్తు, దశలవారీగా అభివృద్ధి కి కృషి చేస్తామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. ప్రభుత్వ నిధులు, సి ఎస్సార్ నిధులను సమీకరించుకుంటూ అభివృద్ధి చేస్తున్నామని ఆయన తెలిపారు. స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే వాసు బుధవారం సందర్శించి, పరిస్థితులను సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, రేడియాలజీ పోస్టు భర్తీ చేశామన్నారు. జిఎస్ ఎల్ మెడికల్ కాలేజీ పిజి విద్యార్థులు గైనిక్, జనరల్ సర్జరీ , పిడియాట్రిక్ తదితర సేవలు అందించడం వలన రోగులకు మెరుగ్గా వైద్యం అందించగలుగుతున్నామని వాసు చెప్పారు. ఎం ఆర్ ఐ స్కానింగ్ సమస్య పరిష్కరించాల్సి ఉందని వాసు చెప్పారు. న్యూరాలజి విభాగం వైద్యురాలు సెలవులో ఉండడం వలన సిఎస్సార్ నిధులు రూ . 70 లక్షలతో ఏర్పాటుచేసిన పరికరాలు ఆపరేషన్ లో లేవని ఆయన తెలిపారు. విద్య వైద్యానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆసుపత్రి ఆవరణలోనే జి ప్లస్ త్రి క్రిటికల్ బ్లాక్ కూడా త్వరలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ చే ప్రారంభిస్తామని ఎమ్మెల్యే వాసు ప్రకటించారు. క్యాజువలిటీ వార్డులో రాత్రివేళల్లో అటెండర్లు స్పందించడం లేదని వారు సరిదిద్దుకోవాలని లేదంటే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వాసు స్పష్టంచేసారు. నైట్ షిఫ్ట్ లో ఉన్న సిబ్బంది స్పందించకపోవడం నేరం అవుతుందన్నారు. మార్చురీ బ్లాక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాల్సి ఉందని, మార్చురీని ఆధునీకరించి, డీఫ్రీజ్ లనుఏర్పాటు చేస్తామని,రూ. కోటిన్నర నుంచి రెండు కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేస్తున్నారని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఈ అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, సి ఎస్సార్ నిధులను రెండు కోట్లు సమీకరించి బ్లాక్ శంకుస్థాపన చేస్తామన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఆయన వెంట ఉన్నారు

# ఖైదీల సమస్యల పరిష్కారానికి న్యాయ సహాయం



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి ఎన్. శ్రీలక్ష్మి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 5** :స్తానిక కేంద్ర కారాగారం, ప్రత్యేక మహిళా కారాగారాలను తూర్పుగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎన్. శ్రీలక్ష్మి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఖైదీలకు అందిస్తున్న ఆహార ప్రమాణాలు, నివాస సదుపాయాలు, వైద్య సేవలను సమీక్షించారు. ఖైదీలతో మాట్లాడి వారి న్యాయ అవసరాలపై వివరాలు తెలుసుకు న్నారు. ఉచిత న్యాయ సహాయం కావాలనుకునే ఖైదీలు లేదా వారి కుటుంబ సభ్యులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదిం చాలన్నారు .బెయిల్ పిటిషన్లు, అప్పీలు , ఇతర న్యాయ వ్యవహారాల్లో అవసరమైన సహాయం అందించడానికి సంస్థ సిద్ధంగా ఉందని ఆమె పేర్కొ న్నారు. ఈ మేరకు పారా లీగల్ వాలంటీర్ల ద్వారా అర్జీలు సమర్పిం చుకోవచ్చని, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సేవలను ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# వైఎస్ఆర్సిపి పార్లమెంట్ సభ్యులు పీ మిథున్ రెడ్డిని కలిసిన స్టాలిన్ బాబు



**అంబాజీపేట, పెన్ పవర్, నవంబర్ 5:**న్యూయార్క్ లో నిర్వహించిన ఐక్యరాజ్యసమితి 80 వ సర్వసభ్య సమావేశానికి హాజరై భారత తరపున బలమైన వాదనలు వినిపించి దేశానికి తిరిగి వచ్చిన వైఎస్ఆర్సిపి పార్లమెంట్ సభ్యులు పీ మిథున్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు నేలపూడి స్టాలిన్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు. ఐక్యరాజ్యసమితి 80వ సర్వసభ్య సమావేశంలో భారత్ తరపున ఎంపీ మిథున్ రెడ్డి ప్రసంగించారు. స్టాలిన్ బాబు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి సమావేశంలో ఎంపీ మిథున్ రెడ్డి భారత ప్రతిష్ట ని ఇనుమిడింప చేశారని, ఈ సమావేశాల్లో ఆయన పరస్పర సంప్రదింపులు, చర్చల ద్వారానే వివాదాలకు పరిష్కారం దొరుకుతుందనే విషయాన్ని మరియు వర్తకం, పెట్టుబడుల్లో తలెత్తే వివాదాల పరిష్కారాలకు ఐక్యరాజ్యసమితి విధానాలకు అనుగుణంగా భారత్ పనిచేస్తోందని, అంతర్జాతీయ సంస్థలు, ప్రభుత్వాల మధ్య వివాదాలను కూడా మధ్యవర్తిత్వం, ప్రత్యామ్నాయ విధానాల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవచ్చనే విషయాలను ఆయన ప్రసంగాల ద్వారా ఐక్యరాజ్యసమితికి తెలియజేశారని అన్నారు.

# జిల్లా స్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడల ఎంపికలు నవంబర్ 12న - కాకినాడలో నిర్వహణ

**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 5:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, విజయవాడ ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడల కోసం జిల్లాస్థాయి ఎంపికలు నవంబర్ 12న కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయంలో జరగనున్నాయి. జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి వి. సతీష్ కుమార్ ఒక ప్రకటనలో ఈ వివరాలు తెలిపారు. ఈ ఎంపికల ద్వారా పురుషులు,మహిళల జిల్లా జట్లు రాష్ట్రస్థాయి పోటీలకు పంపబడతాయి. ఎంపికలు జరిగే క్రీడలు:అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, క్యారమ్స్, చెస్, క్రికెట్, ఫుట్‌బాల్, హాకీ, కబడ్డీ, లాన్ టెన్నిస్, స్విమ్మింగ్, ఖోఖో, టేబుల్ టెన్నిస్, యోగా, వెయిట్‌లిఫ్టింగ్/పవర్‌లిఫ్టింగ్, వాలీబాల్, రెజ్లింగ్, బెస్ట్ ఫిజిక్, డాన్స్ మ్యూజిక్ అండ్ షార్ట్ ప్లే. అర్హతలు:పురుషులు, మహిళలు (ఓపెన్) నాన్-యూనిఫాం ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే పాల్గొనవచ్చు. ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో సమర్పించాలి. టీఎ /డి ఎ ఇవ్వబడదు. రిజిస్ట్రేషన్ చివరి తేదీ: నవంబర్ 11, మధ్యాహ్నం 1 గంటలోపు. పాల్గొనద లచిన వారు వ్యక్తిగతంగా లేదా dsakakinada2023@gmail.com కు ఇమెయిల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఎంపికల తేదీ: నవంబర్ 12, ఉదయం 9.00 గంటలకు. ఒకరు ఒకే క్రీడలో మాత్రమే ఎంపికలకు పాల్గొనవలసి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.

# వాసవి జాగృతి క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం




**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, నవంబర్ 05.** వాసవి జాగృతి ఇంటర్నేషనల్ తాడేపల్లిగూడెం వాసవి జాగృతి క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం అత్యంత వైభోగమేతంగా స్థానిక సత్యవతి నగర్ లోని గుణం వేణుగోపాల్ ఫంక్షన్ హాల్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆర్యన్. నాగసూరి మురళి మోహన్ రావు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ చీమకుర్తి కృష్ణ కిషోర్, వి002జే జిల్లా గవర్నర్ శ్రీకాకుళపు ఖాళీ కృష్ణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోర్లేపర రాము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాభుని మురళీమోహన్ రావులు విచ్చేశారు. వాసవి జాగృతి ఇంటర్నేషనల్ తాడేపల్లిగూడెం అధ్యక్షులుగా మండ పవన్, కార్యదర్శి గా మద్దుల కృష్ణ మోహన్, కోశాధికారిగా మండ జ్ఞానేష్ ప్రమాణస్వీకారం చేశారు. వాసవి జాగృతి ఇంటర్నేషనల్ తాడేపల్లిగూడెం ప్రథమ సేవకుడు మండల పవన్ మాట్లాడుతూ వాసవి జాగృతి క్లబ్ తరఫున తాడేపల్లిగూడెంలో అవసర మైన ప్రతి వ్యక్తికి కులం మతం వర్గం అతీతంగా అవసరంలో ఉన్న ప్రతి వ్యక్తికి సహాయ సహకారాలతో తోడ్పడుగా ఉంటామని హామీ ఇచ్చారు.

## 7 కోట్లు.. 55 మీటర్లు..

## 100మందిని ఒకేసారి ఆపగలిగే దృఢత్వం

**విశాఖపట్టణం, నవంబర్ 5, పెన్ పవర్:** భవిష్యత్తులో ఏ ఇజమూ ఉండదు.. కేవలం టూరిజం మాత్రమే ఉంటుంది " అని ఏపీ సీయం చంద్రబాబు పదే పదే చెబుతుంటారు. దాని తగ్గట్టే ఆంధ్రప్రదేశ్లో టూరిజం ప్రాజెక్టులు చాలానే పట్టాలు ఎక్కాయి. కొన్ని ప్రభుత్వమే చేపడుతుంటే మరికొన్ని పీపీపీ మోడల్ లో తయారవుతున్నాయి. అయితే మాటల్లో చెప్పినంత వేగంగా ఇవి రియాల్టీ లోకి రావడం లేదు. చాలా విషయాల్లో కమ్యూనికేషన్ గ్యాప్ బలంగానే ఉంది. అలాంటి వాటికి ఉదాహరణ వైజాగ్ లోని కైలాసగిరి గ్లాస్ బ్రిడ్జ్ ఓపెనింగ్. నెలల క్రితమే తయారైన ఈ బ్రిడ్జ్ ఇప్పటికీ ఓపెన్ కాకపోవడం వైజాగ్ వాసుల్లో అసహనాన్ని రేకెత్తిస్తోందిభారతదేశంలోనే ఇంకెక్కడా లేని అతి పెద్ద కేంటి లివర్ గ్లాస్ బ్రిడ్జ్ విశాఖలో రెడీ అయిందనే వార్త ఒక్క వైజాగ్ వాసులకే కాక రెండు తెలుగు రాష్ట్రాల్లోని టూరిస్టులకు చాలా ఉత్సాహాన్ని ఇచ్చింది. కైలాసగిరి కొండ అంచు పై నుండి గ్లాస్ బ్రిడ్జిపై నడుస్తూ పర్వతం,లోయ, అడవి,సముద్రం ఇలా విభిన్నమైన ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించే అవకాశం ఈ గ్లాస్ బ్రిడ్జ్ ఇస్తుందని అందరూ ఉప్పొంగి పోయారు. మొదట్లో ఆగస్టు 15 టైమ్ కి రెడీ అవుతుందని భావించినా పనులు ఆలస్యం వల్ల సెప్టెంబర్ లో ప్రారంభిస్తామన్నారు.వైజాగ్ గ్లాస్ బ్రిడ్జ్ ఓపెనింగ్ ఇంకెప్పుడు ? నిర్మాణం పూర్తయినా ఎదురుచూపులు ఎందుకు? సెప్టెంబర్ 25 కి బ్రిడ్జి ఓపెన్ అవుతుందని వార్తలు కూడా వచ్చాయి. తర్వాత అక్టోబర్ వచ్చింది, దసరా, దీపావళి కూడా వెళ్లిపోయాయి. నవంబర్ నెల కూడా వచ్చేసింది. అయినప్పటికీ ఈ స్కైవాక్ గ్లాస్ బ్రిడ్జ్ ఓపెనింగ్ ఎప్పుడు అనేది తెలియక వైజాగ్ వాసులు అయోమయంలో పడ్డారు. టూరిజం పరంగా ఎంతో పొటెన్షియల్ ఉన్న వైజాగ్ లో ఈ గ్లాస్ బ్రిడ్జ్ పెద్ద అట్రాక్షన్ అవుతుందని అందరూ భావిస్తున్నారు. ఏడు కోట్లు ఖర్చుపెట్టి 55 మీటర్ల పొడవున ఈ గ్లాస్ బ్రిడ్జ్ ని నిర్మించారు. కేరళ లో ఇలాంటి బ్రిడ్జ్ ఇంకొకటి ఉంది కానీ దాని పొడవు 38 మీటర్లే. ఇదే ఏడాది మీజోరామ్ లో కూడా ఐజ్వాల్ స్కై వాక్ పేరుతో ఒక గ్లాస్ బ్రిడ్జ్ ఓపెన్ చేశారు కానీ దాని పొడవు 10 మీటర్లే. ఎలా చూసినా విశాఖపట్నం లోని స్కై వాక్ బ్రిడ్జ్ దేశం లోనే చాలా పెద్దది. 250%ఎ% వేగం తో వీచే గాలులను సైతం తట్టుకునేలా దీన్ని నిర్మించినట్టు చెబుతున్నారు. %ఎవీ=ణూ% ఈ నిర్మాణన్ని సూపర్ వైజ్ చేస్తుండగా కేరళకు చెందిన %=జీ% అడ్వెంచర్స్ సంస్థ నిర్మాణం చేసింది. ఇది ఒకేసారి 100 మంది బరువును తట్టుకుంటుంది అని నిర్వాహకులు చెబుతున్నారు.%ఎవీ=ణూ% చైర్మన్ ప్రణవ్ గోపాల్ ఈ స్కై వాక్ బ్రిడ్జ్ పై ప్రత్యేక దృష్టి పెట్టారు.. చాలాసార్లు వెళ్లి నిర్మాణాన్ని పర్యవేక్షించి వచ్చారు. ఆయన ఈ స్కైవాక్ బ్రిడ్జిని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఓపెన్ చేయించాలని ప్రయత్నిస్తున్నారని సమాచారం. బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాత లోకేష్ రెండుసార్లు వైజాగ్ వెళ్లి వచ్చారు. అయినప్పటికీ స్కై వాక్ బ్రిడ్జ్ ఓపెన్ కాలేదు. లోకేష్ టైం దొరక్కే గ్లాస్ బ్రిడ్జ్ ఓపెనింగ్ లేట్ అవుతుందని వీఎంఆర్డిఏ వర్గాలు చెబుతున్నాయి వైజాగ్ గ్లాస్ బ్రిడ్జ్ ఓపెనింగ్ ఇంకెప్పుడు ? నిర్మాణం పూర్తయినా ఎదురుచూపులు ఎందుకు? ఈ నెలలో ( నవంబర్ 14-15 తేదీల్లో ) వైజాగ్ లో రెండు రోజులపాటు అంతర్జాతీయ సదస్సు జరగబోతుంది. పెట్టుబడులను ఆకర్షించడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా దీన్ని నిర్వహిస్తోంది. దేశ విదేశాల్లోని పారిశ్రామిక వ్యాపార అతిథులను ఆహ్వానించడం కోసం సీఎం చంద్రబాబు లోకేష్ విదేశీ పర్యటనలు సైతం చేసి వచ్చారు. వైజాగ్ లోని టూరిజం అట్రాక్షన్ల అన్నింటికీ క్రొత్త అందాలు దిద్దుతున్నారు. మరి ఆ సందర్భంగానన్నా వైజాగ్ స్కై వాక్ బ్రిడ్జ్ ని అందుబాటులోకి తీసుకొస్తారో లేదో చూడాలని సగటు విశాఖ వాసి కోరుతున్నాడు.

## జూన్ నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు రెడీ

**విజయనగరం, నవంబర్ 5, పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్లో కొత్త విమానాశ్రయాల దిశగా అడుగులు పడుతున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు వేగవంతం అయ్యాయి. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు భోగాపురం ఎయిర్పోర్ట్ పనులను పరిశీలించి, ఉత్తరాంధ్రకు ఇది కీలక కేంద్రంగా మారుతుందని తెలిపారు. 2026 జూన్ నాటికి విమానాశ్రయాన్ని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టుతో ఈ ప్రాంత అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు.ఆంధ్రప్రదేశ్లో కొత్త ఎయిర్పోర్టుల దిశగా అడుగులుపడుతున్నాయి.. అలాగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు వేగవంతం చేశారు. ఈ మేరకు ఎయిర్పోర్ట్ పనుల్ని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు పరిశీలించారు, పనుల పురోగతిపై ఆరా తీశారు. భోగాపురం గ్రీన్ఫీల్డ్ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు ఒక ముఖ్యమైన కేంద్రంగా మారుతుందన్నారు రామ్మోహన్ నాయుడు. ఈ విమానాశ్రయం పూర్తయితే, ఈ ప్రాంతంలో జరిగే ఏ అభివృద్ధి కార్యక్రమానికైనా ఇది ఒక ప్రధాన కేంద్రంగా ఉంటుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ విమానాశ్రయ నిర్మాణాన్ని ఒక పెద్ద సవాలుగా స్వీకరించారన్నారు. ఎన్ని సమస్యలు ఎదురైనా, అనుకున్న సమయానికి విమానాశ్రయాన్ని పూర్తి చేయడానికి అధికారులు నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. 2026 జూన్ నెలలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచిస్తున్నారన్నారు.ఈ ఏడాది డిసెంబరు చివరి వారంలో లేదా వచ్చే ఏడాది జనవరి మొదటి వారంలో విమానాశ్రయంలో విమానం ట్రయల్ రన్ నిర్వహించే అవకాశం ఉందన్నారు రామ్మోహన్నాయుడు. విమానాశ్రయం చుట్టూ ఐదు స్టార్ హోటళ్లు కూడా వస్తున్నాయని, దీనివల్ల స్థానికులకు వారి ప్రతిభకు తగిన ఉద్యోగాలు లభిస్తాయన్నారు. తద్వారా, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే వారి సంఖ్య తగ్గుతుందన్నారు. భోగాపురం విమానాశ్రయం పనులు నాణ్యతతో జరుగుతున్నాయని, విశాఖపట్నం కంటే ఇక్కడ ఎక్కువ విమానాలు నడిచేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్ని ఎయిర్లైన్స్తో మాట్లాడామన్నారు. నావిగేషన్, ట్రాఫిక్ కంట్రోల్ సదుపాయాలు కల్పిస్తామని, గ్లోబల్ స్టాండర్డ్స్తో విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నామన్నారు. భోగాపురం విమానాశ్రయంలో టాక్సీవే, రన్వేల నిర్మాణం వేగంగా జరుగుతుందన్నారు. భోగాపురం ఎయిర్పోర్ట్ నిర్మాణం 91.7 శాతం పూర్తి అయిందన్నారు. భోగాపురంలో ఏవియేషన్ యూనివర్సిటీ నిర్మాణానికి కసరత్తు జరుగుతోంది అన్నారు.భోగాపురం విమానాశ్రయాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మిస్తున్నామని, ఈ నెలలో విశాఖలో నిర్వహించబోయే పారిశ్రామిక సదస్సులో ఏవియేషన్ రంగానికి సంబంధించిన పరిశ్రమలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. గతంలో కేంద్రమంత్రి అశోక్గజపతిరాజు పునాది వేసిన ఈ విమానాశ్రయం చివరి దశకు రావడం చాలా సంతోషంగా ఉందని.. భోగాపురం విమానాశ్రయం ఈ ప్రాంత రూపురేఖలను మార్చివేసి, అభివృద్ధిని వేగవంతం చేస్తుందని అన్నారు. ఆ తర్వాత, విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించిన జీఎంఆర్, ఎల్అండ్టీ అధికారులతో ఒక సమీక్ష సమావేశం జరిగింది. విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల నుంచి విమానాశ్రయానికి త్వరగా చేరుకోవడానికి అవసరమైన కొత్త రోడ్ల నిర్మాణం, ట్రంపెట్ బ్రిడ్జి వంటి వాటిపై అధికారులతో చర్చించారు. ఈ కొత్త రోడ్లు, బ్రిడ్జిలు ప్రయాణ సమయాన్ని తగ్గించి, ప్రజలకు సౌకర్యంగా ఉంటాయని భావిస్తున్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించాను. ప్రధాన టెర్మినల్ భవనం, అరైవల్-డిపార్చర్ జోన్లు, బ్యాగేజ్ హ్యాండ్లింగ్ సిస్టమ్ తదితర కీలక సౌకర్యాలను పరిశీలించి, ఉత్తరాంధ్ర ప్రాంత సాంస్కృతిక ప్రత్యేకతను ప్రతిబింబించేలా డిజైన్లో మార్పులపై సూచనలు ఇచ్చాను. GMR మరియు L&T సంస్థలతో సమీక్షా సమావేశం నిర్వహించి, మిగిలిన పనులను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ప్రతి అంశంలోనూ ప్రపంచ స్థాయి ప్రమాణాలు పాటించాలని ఆదేశించాను.ప్రాజెక్టు ఇప్పటివరకు 91.7% పూర్తయినందుకు సంతోషంగా ఉంది. పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర ప్రాంత ఆర్థికాభివృద్ధికి, వాణిజ్యానికి, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా మారనుంది. గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి నాయకత్వంలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును 2026 జూన్ నాటికి పూర్తి చేసి దేశానికి అంకితం చేయడానికి కట్టుబడి ఉన్నాము' అంటూ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ట్వీట్ చేశారు.

## స్టూడెంట్స్ తో కాళ్లు నొక్కించుకున్న టీచర్ సస్పెండ్.

**శ్రీకాకుళం:పెన్ పవర్:** పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయురాలు వారితో కాళ్లు పట్టించుకున్న ఘటన శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం బందపల్లి బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో వెలుగు చూసిన విషయంవిదితమే. ఉపాధ్యాయురాలు సుజాత సెల్ ఫోన్ లో మాట్లాడుతూ.. ఇద్దరు విద్యార్థినులతో కాళ్లు నొక్కించుకుంటున్న వీడియో ఆలస్యంగా బయటకు వచ్చింది. విచారణ అనంతరం ఉపాధ్యాయురాలు సుజాతనుసస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

## పదేళ్ల బాలిక ఆత్మహత్య

**రామచంద్రపురంపెన్ పవర్:**రామచంద్రపురం పట్టణంలో భాష్యం స్కూల్లో 5వ తరగతి చదువుతున్న చిర్ర హాని రంజిత బాలిక (10) ఉరివేసుకొని చనిపోయిందని సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. సిర్ర రంజిత ,ఇంటిలోనే చున్నీతో హ్యాంగింగ్ చేసుకుంది. మృతురాలు ఓ ప్రైవేట్ స్కూల్లో ఐదవ తరగతి స్ చదువుతుంది. తల్లి సునీత రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో నర్స్ గా పని చేస్తుంది. బాలిక మృతిపై కేసును అన్నికోణాల్లో విచారణ చేస్తున్నామని రామచంద్రపురం పోలీసులు వెల్లడించారు.

# ఫోటో షూట్లు చేయడానికే జగన్ పర్యటన

**విజయవాడ పెన్ పవర్:**రైతు పరామర్శ పేరుతో జగన్ రెడ్డి డీజేలు పెట్టి పార్టీ జెండాలతో ఊరేగటానికే వచ్చాడు. రైతు కష్టంలో ఉన్నప్పుడు నేషనల్ హైవేపై టెంట్లు వేసుకుని రెడ్ కార్పెట్ మీద ఫోటోషూట్లు చేశాడని టీడీపీ నేత దేవినేని ఉమా విమర్శించారు. మొంథా తుఫాను సమయంలో రైతుల కష్టసమయంలో చంద్రబాబు గారు, పవన్ కళ్యాణ్ గారు కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. జగన్ మాత్రం ప్యాలెస్లో పడుకున్నాడు. పంటల భీమా కూడాఇవ్వలేదని జగన్ నిర్వాకాన్ని కేంద్ర మంత్రి పార్లమెంట్లో ఎండగట్టారు. జగన్ హయాంలో 60 లక్షల ఎకరాల్లో వేల కోట్ల పంట నష్టం, కానీ పరిహారం లేదు ు అబద్ధాలే ఎక్కుని అన్నారు.ప్రతిపక్షంలో చంద్రబాబు గారు నేలపై కూర్చుని నీ మెడలు వంచి రైతుల కోసం 590 కోట్ల
బీమా ప్రీమియం చెల్లించేలా చేశారు. కేంద్రం ఇచ్చిన ?3,600 కోట్లు కూడా రైతుల ఖాతాల్లో జమ చేయలేని నిర్వాహకంజగన్ది. 2024%-%25లో కూటమి ప్రభుత్వం 7.65 లక్షల మంది రైతుల వద్ద నుంచి ?12,857 కోట్లకు దాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లో ఖాతాల్లో జమ చేసింది. 'అన్నదాత సుఖీభవ' కింద ?3,174కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారు. త్వరలో రెండో విడత నిధులు రానున్నాయి. ఉల్లి, పొగాకు, కోకో, మామిడి, టమాట రైతులను కష్టకాలంలో ఆదుకున్న ఘనత చంద్రబాబుది. జగన్ పాలనలో పోర్టల్లో కూడాతప్పుడు కోతలు, తప్పుడు డేటా. నేడు వచ్చి రైతు పరామర్శ పేరుతో కబుర్లు చెబుతున్నాడు. ఐదేళ్ల వైసీపీ హయాంలో 9 విపత్తులు,
?20 వేల కోట్ల నష్టం. కానీ రైతుల వద్దకు వెళ్లలేదు, అబద్ధాలతో కాలంగడిపాడు. జగన్ రైతులకు బకాయిగా పెట్టిన ?1,700 కోట్ల ధాన్యం డబ్బు కూటమి ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. ధాన్యం డబ్బుల్లో కక్కుర్తి పడి గడ్డం గ్యాంగ్తో ప్యాలెస్కు జగన్ తరలించాడు . అధికారంలోకివచ్చిన నెల రోజుల్లోనే కూటమి ప్రభుత్వం ?6,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసిందని అన్నారు.

# నారా లోకేష్ లో ఎంత మార్పు

**విజయవాడ, నవంబర్ 5, పెన్ పవర్:**
రాజకీయాల్లో ప్రతి అనుభవం అక్కరకు వస్తుంది. రాజకీయ పరిస్థితులు కూడా నేతలలో ఒక రకమైన మార్పునకు కారణం అవుతాయి. ఈ విషయంలో ఏపీ మంత్రి నారా లోకేష్ గురించి మనం ప్రత్యేకంగా ప్రస్తావించుకోవాలి. ఎలాంటి లోకేష్.. ఎలా మారారు అన్నది ప్రత్యర్థులకు తెలుసు. సొంత పార్టీ వారికి తెలుసు. ఏపీ ప్రజలకు తెలుసు. లోకేష్ ప్రతి మార్పును గమనిస్తున్నారు ఈ రాష్ట్ర ప్రజలు. వ్యతిరేకించిన వారే గౌరవిస్తున్నారు. వ్యతిరేకంగా ప్రచారం చేసిన వారి ఫిదా అవుతున్నారు. ఒక నాయకుడికి ఇంతకంటే ఏం కావాలి. గోల్డెన్ స్పూన్ తో పుట్టే నాయకుడి కంటే.. గ్రౌండ్ లెవెల్ నుంచి కష్టాలు ఎదురొడ్డి నిలిచేవాడే నిజమైన నాయకుడిగా అవతరిస్తాడు. అటువంటి ఛాన్స్ వచ్చింది నారా లోకేష్ కు. తాత ఎన్టీఆర్ మాజీ ముఖ్యమంత్రి. తండ్రి చంద్రబాబు సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పదవి అలంకరించిన వారు. మామ బాలకృష్ణ తెలుగు సినిమా ఇండస్ట్రీలో టాప్ మోస్ట్ యాక్టర్. అటువంటి నారా లోకేష్ ఎంట్రీ ఎలా ఉండాలి. తండ్రి చంద్రబాబు గ్రాండ్ ఎంట్రీ ఇవ్వగలిగారు. కానీ అంతే మించి రాజకీయ ప్రత్యర్థులను ఇచ్చారు. కానీ వాటన్నింటినీ దాటుకొని తనను తాను ప్రూవ్ చేసుకున్నారు నారా లోకేష్.2024 ఎన్నికల వరకు లోకేష్ పై ఎవరికీ నమ్మకం లేదు. చివరకు సొంత పార్టీ శ్రేణులకు సైతం ఏదో ఒక మూల అపనమ్మకం. రాష్ట్రంలో సుదీర్ఘకాలం పాదయాత్ర చేసి ప్రజలతో మమేకమై వచ్చారు. సొంత పార్టీతో పాటు ప్రజలలో చిన్నపాటి ముద్రతో బయలుదేరారు లోకేష్. కానీ కేంద్ర పెద్దలతో మమేకం అయిన తీరు, తన తండ్రి అక్రమ అరెస్టు సమయంలో తపన పడిన తీరు, కూటమి కట్టడంలో వ్యవహరించిన తీరు, అధికారంలోకి వచ్చిన తరువాత పాలనతో పాటు పార్టీ పై ముద్ర చాటిన తీరు%ఔ% ఇలా ప్రతి అంశంలోనూ పై చేయి సాధిస్తూ వచ్చారు. ఇప్పుడు నారా లోకేష్ అంటే ఒక శక్తి, ఒక వ్యవస్థ అన్నట్టు మార్చుకున్నారు.లోకేష్ తీసుకున్న నిర్ణయం అద్భుతంగా ఉంటుంది. తనను తాను భావి నాయకుడిగా ఆవిష్కరించుకునే తీరు కూడా ఆకట్టుకుంటుంది. నిర్ణయాల్లో తప్పుడు



వ్యవహారాలు ఉండవు. ఒకరి ప్రభావం కూడా ఉండదు. ఇటీవల జరిగిన రెండు ఘటనలే దానికి ఉదాహరణ. కాశీబుగ్గ లో ఓ ఆలయంలో తొక్కిసలాట జరిగింది. పదిమంది చనిపోయారు. అక్కడ గుడి కట్టింది ఓ సామాన్య భక్తుడు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రతి ఒక్కరికి తిరుమల మాదిరిగా దర్శనం కల్పించాలన్న లక్ష్యంతో నిర్మించారు. కానీ ఈ ఘటన జరిగిన తర్వాత సదరు ఆలయ వ్యవస్థాపకుడు పై కేసు పెట్టాలని ఒత్తిడి పెరిగింది. అరెస్టు చేయాలన్న డిమాండ్ వచ్చింది. కానీ అందుకు అంగీకరించలేదు లోకేష్. అది సహేతుకం కాదని తేల్చేశారు. ఇటువంటి ప్రైవేటు దేవాలయాల విషయంలో ఒక వ్యవస్థను తేవాలని మాత్రమే చూశారు. సొంత పార్టీతోపాటు ప్రత్యర్థి పార్టీల ఒత్తిడికి ఎంత మాత్రం తలవంచలేదు లోకేష్.ఏపీకి చెందిన భక్తులు తమిళనాడులోని ఆలయాల సందర్శనకు వెళ్లారు. ప్రత్యేక బస్సులు వెళ్లారు. అక్కడి అల్లరి మూకాలతో పాటు ఆటో డ్రైవర్లు అడ్డగించారు. అల్లరి చేసే ప్రయత్నం చేశారు. ఆ సమస్య మంత్రి నారా లోకేష్ దృష్టికి వచ్చింది. ఇదో ప్రాంతీయ సమస్యగా మారుతుందని భావించారు లోకేష్. నేరుగా తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ తో సంప్రదించారు. జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్రాల మధ్య సమస్యగా మార్చవద్దని విజ్ఞప్తి చేశారు. ఉదయనిది స్టాలిన్ దీనికి సానుకూలంగా స్పందించారు. బస్సులో వెళ్ళిన ఏపీ భక్తులతో పాటు పర్యాటకులకు భద్రత కల్పించారు. ఈ రెండు ఘటనలు లోకేష్ భావి నాయకుడిగా ఊహించడానికి ఎంత మాత్రం తక్కువ కాదు అని తేలిపోయింది. ప్రజలకు పాలన అందించడం అంటే కేవలం హోదా అనుభవించడం కాదు. వారి కష్టసుఖాల్లో.. సుఖ దుఃఖాల్లో ఉండడం అని నిరూపించారు నారా లోకేష్. నిజంగా ఇది అభినందనీయమే. ఏపీకి ఒక భావి నాయకుడు లోకేష్ రూపంలో దొరికినట్టే.

# పాపం... శ్యామలేనా.. మిగిలింది

**విజయవాడ, నవంబర్ 5, పెన్ పవర్:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పని చేసిన సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు పార్టీకి దూరమయ్యారు. 2024 ఎన్నికల్లో ఓటమి ఎదురైన తరువాత సినీ నటుడు అలీ తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని తేల్చేశారు. ఎన్నికలకు ముందే వైసిపి తో తనకు సంబంధం లేదన్నట్టు స్వచ్ఛందంగా తప్పుకున్నారు మంచు మోహన్ బాబు. అయితే నటుడు, రచయిత పోసాని కృష్ణ మురళి మాత్రం కాస్త యాక్టివ్గానే ఉండేవారు. వైసీపీలో క్రియాశీలకంగా పని చేసేందుకు సిద్ధమయ్యారు. కానీ వైసీపీ హయాంలో ఆయన చేసిన వ్యాఖ్యలు కు సంబంధించి కేసు మెడకు చుట్టుకుంది. చాలా రోజులు పాటు పోసాని జైలులోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఆ ప్రభావం ఆయన ఆరోగ్యం పై కూడా చూపింది. దీంతో వైసీపీలో క్రియాశీలకంగా ఉండడాన్ని తగ్గించేశారు పోసాని. అయితే ఇప్పుడు సినీ పరిశ్రమ నుంచి ఉన్నది కేవలం మాజీ మంత్రి రోజా మాత్రమే. అయితే తాజాగా ఆమెకు సినీ యాంకర్ శ్యామల తోడైంది. ప్రస్తుతం ఆమె సైతం పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తోంది.మొన్న ఆ మధ్యన కర్నూలు బస్సు ఘటన జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫేక్ ప్రచారానికి దిగింది. హైదరాబాదు నుంచి బెంగళూరు వెళ్తున్న బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. ఓ ద్విచక్ర వాహనదారుడు ఇందుకు కారణం అని తేలింది. అయితే సదరు యువకుడు బెల్ట్ షాపులో నకిలీ మద్యం తాగడం వల్లే ఆ ఘటనకు కారణమయ్యాడని యాంకర్ శ్యామల ఆరోపించారు. అయితే సదరు యువకుడు మద్యం దుకాణంలో మద్యాన్ని కొనుగోలు చేసిన సీసీ ఫుటేజీ బయటకు వచ్చింది. కేవలం ప్రభుత్వం పై విమర్శలు చేసేందుకే శ్యామల ఆతరహా ఆరోపణలు చేసినట్టు తేలింది. దీంతో కర్నూలు పోలీసులు కేసు నమోదు చేశారు. నిన్ననే పోలీస్ స్టేషన్కు వెళ్లారు శ్యామల. వెంట కర్నూలు వైసీపీ నేతలు ఉన్నారు.అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు ఆ పార్టీకి క్రమేపి దూరమయ్యారు. కమెడియన్ అలీ లాంటి వ్యక్తులు సినీ పరిశ్రమలో ఇబ్బంది పడినట్టు వార్తలు వచ్చాయి. కానీ ఆయన కంటూ ప్రత్యేక గుర్తింపు సినీ పరిశ్రమలో ఉండడంతో నిలదొక్కుకున్నారు. మోహన్ బాబు సైతం ఏ పార్టీతో కలవకుండా తన పని తాను చేసుకుంటున్నారు. పోసాని కృష్ణ మురళి సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు సిద్ధపడ్డారు. కానీ యాంకర్ శ్యామల మాత్రం తిరిగి బుల్లితెరపై కనిపించడమే మానేశారు. అయితే ఆమె రాజకీయాలు చేసిన తర్వాత వృత్తిపరంగా పెద్దగా అవకాశాలు లేకుండా పోయాయి. అందుకే నెలకు 3 లక్షల రూపాయల వేతనంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా మారిపోయారు అన్న వార్తలు వచ్చాయి. కానీ బుల్లితెరపై యాంకరింగ్ అవకాశాలు తగ్గుముఖం పట్టాయి. తప్పనిసరి పరిస్థితుల్లో ఆమె వైయస్సార్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.



సేఫ్ జోన్ లో సీనియర్లు...
ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో దూసుకుపోతోంది. అమరావతి రాజధాని నిర్మాణం చేపడుతోంది. పోలవరం ప్రాజెక్టు పనులు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. మరోవైపు విశాఖకు భారీ ఐటి సంస్థలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం సైతం పరిశ్రమలను ఏర్పాటు చేస్తోంది. అయితే ఏ చిన్న లోపం వెలుగు చూసినా దానిని హైలెట్ చేస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ప్రజా పోరాటాలకు దూరంగా.. ప్రభుత్వంపై వ్యతిరేక ప్రచారానికి దగ్గరగా ఉంటుంది ఆ పార్టీ. అయితే ఇప్పుడు అంతా సోషల్ మీడియా యుగం. ప్రజలకు ఇట్టే నిజాలు తెలిసిపోతున్నాయి. ఇటువంటి సమయంలో స్ట్రాటజీలు మార్చాలి. కానీ వైసీపీ పాత చింతకాయ వాసన మాదిరిగా.. అదే ధోరణితో ముందుకు సాగుతోంది. అయితే ఇప్పుడు అరెస్టులు అంటూ గగ్గోలు పెడుతోంది. ఒకసారి అరెస్టుల తీరు చూస్తుంటే ఇట్టే అర్థం అవుతుంది. ధర్మాన ప్రసాదరావు జోలికి వెళ్లారా? బొత్స సత్యనారాయణ పై కేసులు నమోదు చేశారా? ఒకసారి కేసుల నమోదు.. అరెస్టులు జరుగుతున్న నేతల ట్రాక్ రికార్డును చూస్తే ఇట్టే అర్థమయిపోతుంది.తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ అయ్యారు. కల్తీ మద్యం కేసులో ఆయనను అరెస్టు చేశారు. వాస్తవానికి జోగి రమేష్ పై నమోదు చేసేందుకు చాలా కేసులు ఉన్నాయి. అరెస్టు చేసేందుకు అవసరమైన ఆధారాలు కూడా ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రం తో పాటు నవ్యాంధ్రప్రదేశ్లో మూడుసార్లు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు చంద్రబాబు. సీనియర్ మోస్ట్ లీడర్ కూడా.ఇంటిపై దాడికి ప్రయత్నించారు జోగి రమేష్. అప్పట్లో అది సంచలనమే. టిడిపి శ్రేణులు రక్తం మరిగింది. అధికార మదంతో నాడు జోగి రమేష్ ఆ ప్రయత్నం చేశారు. దానికి ఏం చేయాలి? అధికారంలోకి వచ్చిన వెంటనే జోగి రమేష్ ను అరెస్టు చేయాలి. ఆ ఛాన్స్ వచ్చింది కూడా.. కానీ ప్రభుత్వం ఆ పని చేయలేదు. అయితే ప్రభుత్వం ఇదే ఉదాసీనతతో ఉంటుందని భావించిన జోగి రమేష్.. కల్తీ మద్యంతో చెడ్డ పేరు తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. అలా ప్రయత్నం చేసే క్రమంలో ప్రధాన నిందితుడే తమను జోగి రమేష్ ప్రోత్సహించాడని బయట పెట్టేశారు. అంటే ఇప్పుడు అరెస్టు జరిగింది కొత్త కేసులో మాత్రమే. పాత కేసులను తిరగ దోడలేదు. కేవలం కొత్త కేసులో మాత్రమే జోగి రమేష్ ను అరెస్టు చేశారు.గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విషయంలో కూడా అలానే జరిగింది. ఆయన దూకుడు తనం తెలియంది కాదు. పద్ధతి లేకుండా మాట్లాడేవారు. చంద్రబాబు వయసు లెక్క చేయకుండా నూటికి ఎంత వస్తే అంత మాట అనేవారు. సాక్షాత్ అసెంబ్లీలోనే చంద్రబాబు సతీమణి గురించి నీచంగా మాట్లాడారు. అయితే అధికారంలోకి వచ్చిన వెంటనే వల్లభనేని వంశీ మోహన్ జోలికి పోలేదు ప్రభుత్వం. కానీ తన పాత తప్పులు ఎక్కడ బయట పడతాయో.. అని కొత్త తప్పులు చేశారు వల్లభనేని వంశీ మోహన్. ఏకంగా టిడిపి కార్యాలయంలో పనిచేస్తున్న వ్యక్తిని బెదిరించారు. ఏరి కోరి కష్టాలను తెచ్చుకున్నారు. అలా ప్రభుత్వాన్ని కెలికి ఇబ్బందులు తెచ్చుకున్నారు. అంటే ప్రభుత్వం వారి జోలికి వెళ్లలేదు. ప్రభుత్వం జోలికి వారు వచ్చారన్నమాట.వైసీపీ హయాంలో సీనియర్ మంత్రులుగా ఉన్న చాలామంది ఇప్పుడు సేఫ్ జోన్ లో ఉన్నారు. ఎందుకంటే వారు రాజకీయాల్లో తమ కోసం తాము పని చేశారు. కానీ దూకుడు కలిగిన నేతల మనస్తత్వాన్ని గ్రహించారు జగన్. తన రాజకీయం కోసం వారిని పావులుగా వాడుకున్నారు. అయితే ఇప్పుడు వారే మూల్యం చెల్లించుకుంటున్నారు. తమపై వస్తున్న కొత్త కేసులతోనే తాము లోపల కు వెళ్లడం ఖాయమన్న వారు సైలెంట్ అవుతున్నారు. ఈ విషయంలో కొడాలి నాని, పేర్ని నాని, అనిల్ కుమార్ యాదవ్ లాంటి వారు చాలా జాగ్రత్త పడ్డారు. అవసరమైన మాటలను మాత్రమే ఆడుతున్నారు. చర్యలకు దిగడం లేదు కూడా..

# ఆస్ట్రేలియాతో నాలుగో టీ20.. కోహ్లీ రికార్డ్ సమం చేసే దిశగా అభిషేక్ శర్మ





**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో టీమిండియా ఓపెనర్ అభిషేక్ అద్భుతంగా రాణిస్తున్నాడు. తన సూపర్ ఫామ్ ను కొనసాగిస్తూ తగ్గేదే లేదంటున్నాడు. ప్రత్యర్థి ఎవరైనా.. వేదిక ఎక్కడైనా.. బౌలర్ ఎవరైనా విధ్వంసకర బ్యాటింగ్ తో పరుగుల వరద పారిస్తున్నాడు. ఈ సిరీస్ లో ఇప్పటివరకు జరిగిన మూడు మ్యాచ్ ల్లో 112 పరుగులు చేసి ఈ సిరీస్ లో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అభిషేక్ యావరేజ్ 37.33 కాగా.. స్ట్రైక్ రేట్ 167.16. సూపర్ ఫామ్ లో ఉన్న అభిషేక్ ఒక అరుదైన రికార్డుకు చేరువలో ఉన్నాడు. ఇండియాలో కోహ్లీ రికార్డుపై కన్నేశాడు. అభిషేక్ శర్మ అంతర్జాతీయ టీ20 ఫార్మాట్ లో ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్‌లలో 36.96 యావరేజ్ తో 192.20 స్ట్రైక్ రేట్‌తో 961 పరుగులు చేశాడు. 1000 పరుగులు పూర్తి చేయడానికి అభిషేక్ ఇంకా 39 పరుగుల దూరంలో ఉన్నాడు. గురువారం (నవంబర్ 6) ఆస్ట్రేలియాతో జరగబోయే నాలుగో టీ20లో అభిషేక్ 39 పరుగులు చేస్తే అంతర్జాతీయ టీ20 క్రికెట్ లో ఇండియా తరపున ఫాస్టెస్ట్ 1000 రన్స్ చేసిన ప్లేయర్ గా కోహ్లీ రికార్డ్ సమం చేస్తాడు. కోహ్లీ 27 ఇన్నింగ్స్ ల్లో 1000 పరుగులు చేసి టాప్ లో కొనసాగుతున్నాడు. ఓవరాల్ గా ఈ లిస్ట్ లో ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ డేవిడ్ మలన్ ఉన్నాడు. ఈ ఇంగ్లాండ్ క్రికెటర్ కేవలం 24 ఇన్నింగ్స్ ల్లోనే 1000 పరుగులు పూర్తి చేసుకొని ఆల్ టైం టాప్ లో ఉన్నాడు. ఇటీవలే అభిషేక్ శర్మ ఐసీసీ చరిత్రలోనే అత్యధిక పాయింట్లు అందుకున్న బ్యాటర్‌గా వరల్డ్ రికార్డు నెలకొల్పాడు. ఆసియా కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన అభిషేక్.. 2020లో డేవిడ్ మలాన్ (919 పాయింట్లు) పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టాడు. ఆసియా కప్ లో ఈ పంజాబీ స్టార్ 314 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. యావరేజ్ 44 కాగా.. స్ట్రైక్ రేట్ 200 కావడం విశేషం. ఈ క్రమంలో అభిషేక్ తన టీమ్ మేట్స్ సూర్యకుమార్ యాదవ్ (912), విరాట్ కోహ్లీ (909) హయ్యెస్ట్ రేటింగ్ పాయింట్లను కూడా అధిగమించాడు. ఆస్ట్రేలియాతో 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో భాగంగా గురువారం (నవంబర్ 6) టీమిండియా నాలుగో టీ20 మ్యాచ్ ఆడనుంది. ఇప్పటికే మూడు టీ20 మ్యాచ్ లు

ముగిస్తే 1-1 తో సమంగా నిలిచాయి. ఇరు జట్ల మధ్య జరిగిన తొలి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. శుక్రవారం (అక్టోబర్ 31) మెల్ బోర్న్ వేదికగా జరిగిన రెండో టీ20లో ఆస్ట్రేలియా 4 వికెట్ల తేడాతో ఘన విజ యం సాధించి 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మూడో టీ20 ఆదివారం (నవంబర్ 2) జరిగితే ఇండియా 5 వికెట్ల తేడాతో ఘన విజయంసాధించి 1-1 తో సమం చేసింది.

# నాలుగో టీ20లో బుమ్రా, గిల్‌కు రెస్ట్.. టీమిండియా ప్లేయింగ్ 11 ఇదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియతో జరగనున్న నాలుగో టీ20కి టీమిండియా సిద్ధమవుతోంది. 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో భాగంగా గురువారం (నవంబర్ 6) జరగనున్న నాలుగో టీ20కి క్వీన్స్‌ల్యాండ్ లో కర్రారా ఓవల్ స్టేడియం ఆతిథ్యమివ్వనుంది. ఇప్పటికే సిరీస్ లో మూడు టీ20 మ్యాచ్ లు జరిగితే 1-1తో సమంగా నిలిచాయి. ఇరు జట్ల మధ్య జరిగిన తొలి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. సిరీస్ గెలవాలంటే ఇరు జట్లు చివరి రెండు మ్యాచ్ ల్లో గెలవాలి. నాలుగో టీ20లో గెలిచిన జట్టుకు సిరీస్ ఓడిపోయే ఛాన్స్ ఉండదు. దీంతో రెండు జట్లు గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఈ మ్యాచ్ లో టీమిండియా ప్లేయింగ్ 11 ఎలా ఉందో ఇప్పుడు చూద్దాం..

అభిషేక్ శర్మతో పాటు సంజు శాంసన్ ఇన్నింగ్స్ ఆరంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. గిల్ మూడు ఫార్మాట్ లు ఆడుతూ ఇప్పటికే బాగా అలిసి పోయాడు. నవంబర్ 14 నుంచి సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. దీంతో చివరి రెండు టీ20 లకు గిల్ కు రెస్ట్ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మూడో స్థానంలో కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ ఆడతాడు. గత కొంతకాలంగా సూర్య విఫలమవుతున్నా.. ఒక్కసారి ఫామ్ లోకి వస్తే ఎంత ప్రమాదకరమో అందరికీ తెలుసు. నాలుగో స్థానంలో తిలక్ బ్యాటింగ్ కు వస్తాడు. ఐదో ప్లేస్‌లో వికెట్ కీపర్ కమ్ ఫినిషర్‌గా జితేష్ శర్మ ఆడతాడు. ఆరో స్థానంలో ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ శివమ్ దూబే బ్యాటింగ్ కు వచ్చే అవకాశాలున్నాయి. ఏడో స్థానంలో ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ స్థానానికి ఎలాంటి ఢోకా లేదు. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ స్వదేశానికి రావడంతో స్పిన్ ఆల్ రౌండర్ వాషింగ్ టన్ సుందర్ కొనసాగుతాడు. యార్కర్ల వీరుడు జస్ప్రీత్ బుమ్రాకు రెస్ట్ ఇచ్చే ఛాన్స్ ఉంది. అర్షదీప్ సింగ్ తో పాటు హర్షిత్ రానా, వరుణ్ చక్రవర్తి ప్లేయింగ్ 11 లో ఆడనున్నారు. ఒకవేళ గిల్, బుమ్రాలకు రెస్ట్ అవసరం లేదని భావిస్తే నాలుగో టీ20లో ఆడిన జట్టుతోనే టీమిండియా

**ఇండియా ప్లేయింగ్ 11 (అంచనా):**

అభిషేక్ శర్మ, సంజు శాంసన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అక్షర్ పటేల్, జితేష్ శర్మ, శివమ్ దూబే, వాషింగ్ టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రానా, అర్షదీప్ సింగ్

# నెక్స్ట్ లెవల్ ఎలివేషన్: ప్రతిష్టాత్మక టోర్నీకి గ్రాండ్ వెల్కమ్.. హెలికాప్టర్‌లో సిడ్నీకి యాషెస్ ట్రోఫీ




**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ లో ప్రస్తుతం యాషెస్ ఫీవర్ నడుస్తోంది. ప్రతిష్టాత్మకమైన ఈ మెగా టోర్నీ నవంబర్ 21 నుంచి ప్రారంభం కానుంది. ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో భాగంగా తొలి టెస్ట్ పెర్త్ వేదికగా నవంబర్ 21 నుంచి స్టార్ట్ కానుంది. సొంతగడ్డ కావడంతో ఆస్ట్రేలియా ఫేవరేట్ గా బరిలోకి దిగుతోంది. ఈ మెగా సిరీస్ కు 16 రోజుల సమయం మాత్రమే ఉంది. సొంతగడ్డపై జరగబోయే ఈ టెస్ట్ సిరీస్ ను ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఆస్ట్రేలియా ఉంది. మరోవైపు 2015 నుంచి యాషెస్ గెలవని ఇంగ్లాండ్ ఎలాగైనా ఆసీస్ కు షాక్ ఇవ్వాలని చూస్తోంది. యాషెస్ ట్రోఫీ ఎంట్రీనే ఓ రేంజ్ లో జరిగింది. సిడ్నీలో ఈ ప్రతిష్టాత్మక ట్రోఫీ హెలికాప్టర్ లో ద్వారా తీసుకొని వచ్చారు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ లో ఐకానిక్ ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ స్టీవ్ వా చేతుల మీదుగా యాషెస్ ట్రోఫీ ఆవిష్కరించబడింది. ట్రోఫీ హెలికాప్టర్ లో రావడంతో సిరీస్ నెక్స్ట్ లెవల్లో ఉంటుందని ఫ్యాన్స్ అంచనాకు వచ్చేశారు. ఇప్పటికే ఇరు దేశాలు తమ స్క్వాడ్ లను ప్రకటించేశాయి. ఆస్ట్రేలియా క్రికెటర్లు యాషెస్ ప్రాక్టీస్ లో భాగంగా నెట్స్ లో తీవ్రంగా చెమటోడుస్తున్నారు. త్వరలోనే ఇంగ్లాండ్ జట్టు ఆస్ట్రేలియా చేరుకోనుంది. క్రికెట్ లో ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మధ్య జరిగే యాషెస్ కు స్పెషల్ క్రేజ్ ఉంది. క్రికెట్ లో తొలి మ్యాచ్ నుంచి వీరి మధ్య సమరం ఇప్పటికీ ఓ రేంజ్ లో కొనసాగుతోంది. నవంబర్ 21 నుంచి ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ స్టార్ట్ అవుతుంది. ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ఆస్ట్రేలియాలో జరగనుంది. 1882లో తొలిసారి యాషెస్ సిరీస్ జరిగింది. ప్రతి రెండేళ్లకోసారి ఈ ప్రతిష్టాత్మక సిరీస్ వచ్చినప్పుడల్లా క్రికెట్ ప్రపంచంలో చర్చ జరుగుతూనే ఉంటుంది. చివరిసారిగా ఇంగ్లాండ్ లో జరిగిన యాషెస్ 2-2 తో సమమైంది. తొలి రెండు టెస్టులు ఆస్ట్రేలియా గెలిస్తే చివరి మూడు టెస్టుల్లో ఇంగ్లాండ్ రెండు టెస్టులు గెలిచింది. ఒక మ్యాచ్ డ్రా గా ముగిసింది. అంతకముందు 2021-22 యాషెస్ లో ఆస్ట్రేలియా 4-0తో గెలిచింది. ఆస్ట్రేలియా చివరి 15 స్వదేశీ టెస్టుల్లో రెండింటిలో మాత్రమే ఓడిపోయింది. ఓవరాల్ గా ఇప్పటి వరకూ చరిత్రలో మొత్తం 330 యాషెస్ టెస్ట్ మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో ఆస్ట్రేలియా 136 టెస్టులు, ఇంగ్లండ్ 108 టెస్టులు గెలవగా.. 91 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. ఇటీవలే ఇండియాతో ఇంగ్లాండ్ 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను 2-2 తో సమం చేసుకుంది. మరోవైపు ఆస్ట్రేలియా వెస్టిండీస్ పై 3-0 తేడాతో గెలిచింది.

# మనోజ్ ముందు జాగ్రత్త.. ఆ హీరోల ఎఫెక్ట్ పడిందా?



మంచు మనోజ్.. ఈ పేరు గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. చేసింది తక్కువ సినిమాలే అయినా అటు అభిమానులతోనే కాదు ఇటు సినీ సెలబ్రిటీలతో కూడా మంచి సత్సంబంధాలు కొనసాగిస్తూ భారీ పాపులారిటీ సొంతం చేసుకున్నారు. మంచు మోహన్ బాబు వారసుడిగా సినీ ఇండస్ట్రీలోకి చైల్డ్ ఆర్టిస్టుగా అడుగుపెట్టిన మనోజ్ హీరోగా సత్తా చాటి.. వ్యక్తిగత కారణాలవల్ల తొమ్మిదేళ్లు ఇండస్ట్రీకి దూరమయ్యారు.. ఇటీవలే మళ్లీ రీఎంట్రీ ఇచ్చారు. అందులో భాగంగానే భైరవం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి పరవాలేదు అనిపించకున్న మనోజ్.. ఆ తర్వాత వచ్చిన మిరాయ్ సినిమాతో ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చేసారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకుడిగా తొలి ప్రయత్నంలో చేసిన చిత్రం మిరాయ్. తేజ సజ్జ హీరోగా, రితిక నాయక్ హీరోయిన్ గా .. జగపతిబాబు, శ్రియశరణ్ , గెటప్ శ్రీను తదితరులు కీలకపాత్రలు పోషిస్తూ తెరకెక్కిన చిత్రం ఇది. సెప్టెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా వందకోట్ల క్లబ్లో చేరి రికార్డు సృష్టించింది. జియో హాట్ స్టార్ వేదికగా ఓటీటీలో కూడా స్ట్రీమింగ్ అవుతూ.. మంచి రేటింగ్ అందుకుంటుంది.



ఇందులో విలన్ పాత్ర పోషించి అందరిని అబ్బురపరిచారు మంచు మనోజ్. హీరోగా కంటే విలన్ పాత్రకి ఎక్కువ క్రేజ్ లభించింది. అలా ఈ మిరాయ్ సినిమాతో భారీ పాపులారిటీ అందుకున్న మనోజ్ కి.. ఇప్పుడు బాలీవుడ్ నుండి వరుసగా అవకాశాలుస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ అవకాశాలను మనోజ్ సున్నితంగా తిరస్కరిస్తూ తెలుగులోనే సినిమాలు చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నట్లు సమాచారం. అంతేకాదు బాలీవుడ్ సినిమాలను తిరస్కరించి ఇప్పుడు ఒక టాలీవుడ్ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కూడా తెలుస్తోంది. మనోజ్ తీసుకున్న ఈ నిర్ణయంపై అభిమానులలో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి అని చెప్పవచ్చు. వాస్తవానికి ఎవరైనా సరే బాలీవుడ్లో అవకాశాలు వచ్చాయి అంటే కచ్చితంగా రిజెక్ట్ చేయరు. పైగా బాలీవుడ్లో అవకాశం కోసం ఎదురుచూస్తారు కూడా.. అలాంటి బాలీవుడ్ నుంచి స్వయంగా అవకాశాలు తలుపు తట్టినా.. మంచు మనోజ్ మాత్రం తిరస్కరించడంతో పలు రకాల కామెంట్లు వ్యక్తం అవుతున్నాయి. గతంలో చిరంజీవి, రామ్ చరణ్, ఎన్టీఆర్ ఇలా బడా స్టార్ హీరోలు అంతా కూడా బాలీవుడ్ లో సినిమాలు చేసి డిజాస్టర్ ను మూటగట్టుకున్నారు. అందుకే ఆ హీరోల చిత్రాల ఫలితాల ప్రభావం ఇప్పుడు మంచు మనోజ్ పై భారీ ప్రభావాన్ని చూపించిందని.. అందుకే ముందు జాగ్రత్తగా మేల్కొని బాలీవుడ్ చిత్రాలకు అంగీకరించడం లేదు అంటూ కొంతమంది నెటిజన్స్ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా మంచు మనోజ్ ఇప్పుడు బాలీవుడ్ అవకాశాలను తిరస్కరిస్తూ టాలీవుడ్ లోనే సినిమాలు చేయడానికి ఆసక్తి కనబరిస్తుండడం హాట్ టాపిక్ గా మారింది.

మంచు మనోజ్ నటిస్తున్న చిత్రాల విషయానికి వస్తే.. అహం బ్రహ్మాస్మి.. శ్రీకాంత్ ఎన్ రెడ్డి దర్శకత్వం వహించిన తెలుగు చిత్రం ఇది. 2025 డిసెంబర్ 20న విడుదల కాబోతోంది. అలాగే వాట్ ది ఫిష్.. వరుణ్ కొరుకుంద దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంతో పాటు నూతన దర్శకుడు నవీన్ కొల్లి దర్శకత్వం వహిస్తున్న రక్షక్ అనే సినిమాలో కూడా నటిస్తున్నారు. అలాగే అంతర్జాతీయ సీరిస్ గా రూపుదిద్దుకుంటున్న బ్లాక్ స్వోర్డ్ లో మనోజ్ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com